వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 02, ఆగష్టు 2022 16 పేజీలు



2వ పేజీలో...


## వీఆర్వోలను వివిధ శాఖలకు కేటాయింపు

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కె.శశాంక

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** సర్పంచులు పోతనే ఉన్నరు.. వస్తనే ఉన్నరు...పైసలు తింటున్నరే తప్ప పనులు చేస్తలేరు. ఎన్నికలైతే చాలు ఓట్ల వేట మొదలు పెడ్తరు. నేను అది చేస్త.. ఇది చేస్తా అంటరు. అన్న మాటలు ఇక ఊర్లో నుంచి వినిపించవు అంటున్నరు ఆఫీసర్లు. గ్రామ పంచాయతీలో అవినీతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెక్‌పెట్టాయి. గ్రామ పంచాయతీ(జిపి) నిధుల వినియోగంలో మరింత పారదర్శకతకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. అవినీతికి తావు లేని విధంగా సర్పంచులు, ఉపసర్పంచులకు డిజిటల్ కీ సంతకాలకు చర్యలు తీసుకుంది.

### పంచాయతీల్లో..

# డిజిటల్ కీ




సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ద్వారా అమలు

ఆర్థిక సంఘం,సాధారణ నిధులకు వర్తింపు

నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట



2 లో..

హత్యను కప్పిపుచ్చుకోవడానికి చైన్‌స్నాచర్ కథ..!!

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన నిజాలు

భర్త ఫిర్యాదుతో శిశుహత్యగా కేసు నమోదు



2 లో..

## కడతేర్చి..

# కట్టుకథ



కన్నబిడ్డను కడతేర్చిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఈసంఘటనపై వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన నడిగోటి భాస్కర్-ప్రసన్న దంపతులకు ఇద్దరు పిల్లలు జన్మించారు. వీరిలో మొదటికాన్పులో కుమారుడు జన్మించగా ఆ కుమారుడి ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో గుండె చికిత్సలకు లక్షల్లో ఖర్చులయ్యాయి. ఇంతలోనే రెండవ కాన్పులో కుమార్తె తేజస్విని(1సంవత్సరం) జన్మించింది. తేజస్విని ఆరోగ్యంసైతం సక్రమంగా లేకపోవడంతో వివిధ ఆస్పత్రుల్లో చూపించినా వైద్యులు తేజస్విని ఆరోగ్యం భాగుకావడం సాధ్యం కాదని చెప్పడంతో ఏమిచేయాలో తెలియని పరిస్థితుల్లో మానసిక ఒత్తిడికి లోనై కన్నకూతురును తల్లి హత్య చేసిందని పోలీసుల విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. జనగామ, ఆగస్టు1, ప్రభాతవార్త



## ఉద్యమం ఉధృతం

### మల్లంపల్లి మండలం ప్రజల ఆకాంక్ష

సిఎం కేసిఆర్ మండలంగా ప్రకటించాలి

పార్టీలక తీతంగా మద్ధతు పలుకుతున్న ప్రజలు

సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే సీతక్క

నీళ్ల ట్యాంకెక్కి ప్రాణ త్యాగానికి సిద్ధమైన యువకుడు



2వ పేజీలో...

## ఆధార్ కార్డుతోనే అసలు మోసం

-ఆధార్ కార్డు మార్చడంలో బయట పడుతున్న మోసాలు

-మూల పడిన పాఠశాల సర్టిఫికేట్‌తోనే మోసాలకు శ్రీకారం

-స్కూల్ సర్టిఫికేట్ ఫేక్ అని రాతపూర్వకంగా ఇచ్చిన ఎంఈఓ

-అమ్మాయి జీవితాన్ని ఆగంచేసి తప్పించుకున్న అసలు ముద్దాయి

2వ పేజీలో...






# పంచాయతీల్లో డిజిటల్ కీ

(మొదటి పేజీ తరువాయి..)

దేశాభివృద్ధికి గ్రామాల అభివృద్దే పట్టుకొమ్మలు..ఆయా గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్, ఉపసర్పంచుల పాత్ర కీలకం.. ఈ పదవులను సొంతం చేసుకున్న వారు గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేయడం ఉత్తమం.. అవినీతికి ఆస్కారం లేకుండా సరిగా పనిచేస్తేనే పల్లెలు అభివృద్ధిబాట పడుతాయి. ఇప్పటికే పంచాయతీల ద్వారా అందించే సేవలను ఆన్‌లైన్ వైపు మళ్లించగా ప్రస్తుతం మరో సంస్కరణకు ప్రభుత్వం సిద్దమైంది. పంచాయతీల్లో నిధులు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు సర్పంచ్, ఉపసర్పంచులకు డిజిటల్ కీ ల ద్వారా లావాదేవీలను జరిపేలా కేంద్రం ఉత్వర్వులు జారీ చేయగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు పక్కదారి పట్టకుండా లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు తాజాగా ఈ డిజిటల్ సంతకాల కీ అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అన్ని రకాల ఆర్థిక సంఘం నిధులు వినియోగం, బిల్లులు చెల్లింపునకు సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ సంతకం చేసేందుకు గత నెల 27న పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధార్, పాన్ కార్డుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ డిజిటల్ కీలను అందిస్తున్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీల్లో తెరిచిన గ్రామపంచాయతీ అకౌంట్ వివరాలను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (పిఎఫ్ఎంఎస్) పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 15 వ ఆర్థిక సంఘం నిధులు జమకావడం మొదలయ్యింది. డిజిటల్ విధానం వల్ల సర్పంచులకు అకౌంట్ ఫ్రీజింగ్ బాధలు తప్పనున్నాయి. ప్రతి నెల నిధులు జమైనట్లు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందుతుంది. పనులు చేసిన తర్వాత కేంద్రమే నేరుగా నిధులు ఇవ్వాలని నిర్ణయించడంతో సర్పంచుల్లో హర్షం వ్యక్తమవుతోంది. చేపట్టిన అభివృద్ధి పనులను రికార్డు చేసిన తర్వాత వాటి బిల్లులకు సంబంధించిన చెక్కులను అందించే అవకాశం పంచాయితీ కార్యదర్శులకు అప్పగించారు. ఆన్‌లైన్‌లో చెక్కు జారీ అయిన తర్వాత సర్పంచ్, ఉపసర్పంచ్ డిజిటల్ కీతో సంతకాలు చేసి ఒకే చేస్తారు. దీంతో బిల్లు చెల్లింపు సులభతరమవుతుంది. డిజిటల్ కీ కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఏ నిధులనైనా డిజిటల్ కీ సంతకాల ద్వారానే విత్‌డ్రా చేయాల్సి ఉంటుంది. ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు గ్రామపంచాయితీలకు అందుతున్నాయి. ఈ నిధుల వ్యయానికి గతంలో సర్పంచులు, ఉపసర్పంచులకు ఉమ్మడి చెక్‌పవర్ విధానం అమలులో ఉంది. దీంతో పలుచోట్ల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు డిజిటల్ కీ విధానం అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే ఈ విధానం రెవెన్యూ శాఖలో కొనసాగుతోంది. పంచాయితీల్లో సైతం దీన్ని కొనసాగించేందుకు రెండేళ్ల క్రితమే నిర్ణయించినా కోవిడ్‌తో పాటు పలు ఇతర సమస్యల కారణంగా జాప్యం జరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ ప్రక్రియను అమల్లోకి తేవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

సర్పంచులు, ఉపసర్పంచుల సంతకాల సేకరించి డిజిటల్ కీ తయారు చేసి సర్పంచులు, ఉపసర్పంచులకు అందిస్తారు. ఇది పూర్తవగానే దీనిని అమలు చేయనున్నారు. సర్పంచులు, ఉపసర్పంచులందరికీ డిజిటల్ కీ ఇవ్వడం పూర్తికాగానే ఇప్పటివరకు ఉపయోగించిన ఖాతాలన్నీ డిజిటల్ విధానంలోకి మ్యాపింగ్ చేస్తారు. ఈ డిజిటల్ కీ తయారీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులతో పాటు వివిధ పన్నుల రూపంలో పంచాయతీలకు ప్రతి నెలా ఆదాయం సమకూరుతుంది. గతంలో ఆదాయ, వ్యయాల లెక్కలు అంతంత మాత్రంగానే చూపేవారు. నిధుల వివరాలు ఎవరికీ తెలిసే అవకాశం కూడా ఉండేది కాదు.. ప్రస్తుతం అన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండడంతో పాటు కొత్తగా డిజిటల్‌కీ అందుబాటులోకి తెస్తుండడంతో దుర్వినియోగానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంది. గతంలో నిధుల వినియోగంలో ఏమైనా అక్రమాలు జరిగితే సంతకాలు ఫోర్జరీ చేశారని ఆరోపిస్తూ పాలకులు తప్పించుకునేవారు. కొన్ని చోట్ల పంచాయతీల తీర్మాణం లేకుండానే నిధులు దుర్వినియోగం చేయడంతో ఆయా గ్రామ పంచాయితీల్లో సర్పంచులు సస్పెండ్‌కు గురికావడం, విచారణను ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురయ్యేవి. ఈ విషయంలో పరోక్షంగా గ్రామ పంచాయితీ కార్యదర్శులు కూడా వారికి సహకరించేవారు.ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా పోయింది.నిధుల దుర్వినియోగానికి చెక్ పడింది. వంద రూపాయలైనా సరే డిజిటల్ కీని ఉపయోగించి తీసుకోవాల్సిందే.

# ఉద్యమం ఉధృతం..

**ములుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

మల్లంపల్లి మండల సాధన ఉద్యమం రోజు రోజుకు ఉధృతమవుతుంది. రిలే నిరాహార దీక్షలు, పట్టణంలో ర్యాలీలు, బంద్‌లతో ప్రజలు తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమంలో భాగంగా ఆదివారం ఓ యువకుడు ఏకంగా నీళ్ల ట్యాంకు ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నుండి మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కావడంతో ప్రజలు తమ ఆకాంక్షను మరింతగా వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ములుగు పట్టణానికి వచ్చినప్పుడు ములుగు జిల్లాతో పాటు మల్లంపలి ్ల మేజర్ గ్రామపంచాయతీని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం ములుగును జిల్లాగా చేశాడు కానీ మల్లంపల్లిని మండలం చేయకపోవడంతో ప్రజలు ఆవేదన చెందారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో 13 మండలాలు కొత్తవి ప్రకటించడం అందులో మల్లంపల్లి లేకపోవడంతో వారి మనసును కలిచివేసింది. ఈ క్రమంలో మండల సాధన సమితి పేరుతో గోల్కొండ రాజు ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుంది. మల్లంపల్లి చుట్టు ప్రక్కల 10 గ్రామపంచాయతీల పరిధిలో 20 గ్రామాలు, 5 గురు ఎంపీటీసీలు ఉండగా సుమారు 15 వేల పై చిలుకు జానాబా ఉంది.

**మండలం ప్రకటించే వరకు ఉద్యమం కొనసాగుతుంది....**

**మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు**

మల్లంపల్లిని మండలంగా ప్రటించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు స్పష్టం చేశారు. ములుగు జిల్లా, మండల కేంద్రానికి సుదూరంగా ఉన్న గ్రామాల ప్రజలు ములుగుకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాలుగా అర్హతలు ఉన్న మల్లంపల్లి గ్రామం కేంద్రంగా మండలం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.

**మద్ధతు తెలిపిన ఎమ్మెల్యే సీతక్క...**

మల్లంపల్లి మండల సాధన సమితి చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న మల్లంపల్లిని ప్రభుత్వం వెంటనే మండలంగా ప్రకటించాలని ఆమె అన్నారు. 2018 నవంబంర్ 30న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం ఇస్తానని చెప్పి జిల్లా ఇచ్చాడు తప్పా మండలం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆమె తెలిపారు. అధికార పార్టీ నాయకులకు ఎన్నికలప్పుడు మాత్రమే మల్లంపలి ్ల గుర్తుకు వస్తుందని సీతక్క ప్రశ్నించారు.

**బైక్ అసోసియేషన్ సభ్యుల మద్ధతు...**

మల్లంపల్లి మండల సాధన సమితికి బైక్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మండలంగా ప్రటించాలని కోరారు. లోతట్టు గ్రామాల దళిత గిరిజనులు ములుగు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఎంతో ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు.

**కరపత్రాల ఆవిష్కరణ...**

మల్లంపల్లిలోని మండల సాధన సమితి చేపడుతున్న దీక్షా శిభిరాన్ని ప్రజా సంఘాల జెపిసి చైర్మన్ ముంజాల భిక్షపతి సందర్శించి బైక్ అసోసియేషన్ రిలే నిరాహార దీక్షకు తన సంఘీభావం తెలిపారు. సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ మండలం చేసేంత వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించి వెంటనే మండలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కడతేర్చి.. కట్టుకథ

(మొదటి పేజీ తరువాయి..)

ఈఘటనపై ప్రసన్న భర్త భాస్కర్ ఫిర్యాదు మేరకు ప్రసన్నపై శిశుహత్య నేరంగా కేసునమోదు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా ప్రసన్న చేసిన హత్యను కప్పిపుచ్చుకునేందుకు గాను ఉదయం నుంచి మధ్యాహ్నంవరకు పోలీసులు, స్థానికులకు అయోమయానికి గురిచేశారు. దీంతో స్పందించిన పోలీసువిభాగం వివిధరకాల కోణాలలో విచారణ చేపట్టడంతో తల్లే మానసిక ఒత్తిడితో ఇంటిముందు ఉన్న నీటి ట్యాంకులో పాపను పడవేసి చైన్‌స్నాచర్ కథకు తెరలేపిందని పేర్కొన్నారు. కాగా, చైన్‌స్నాచింగ్ పేరిట కట్టుకథను ఐదుగంటల్లో చేధించిన జనగామ ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్‌ను డీసీపీ అభినందించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పట్టణప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని, జనగామలో 300లకు పైగా సీసీకెమెరాలను ఏర్పాటు చేసే ప్రక్రియ జరుగుతుందని, రాబోవు పదిహేను రోజుల్లో పోలీసు కమిషనర్ చేతులమీదుగా ప్రారం భోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా ఏదైనా సంఘ టన చోటుచేసుకున్నా, అనుమానా స్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్100కు సమాచారం అందించాలని డీసీపీ జిల్లావాసులను కోరారు.

## వీఆర్వోలను వివిధ శాఖలకు కేటాయింపు

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**

గత కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించిన వీఆర్వోలను ప్రభుత్వం వివిధ శాఖలకు బదిలీ చేశారు. దానిలో భాగం గానే సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక జిల్లా వ్యాప్తంగా వీఆర్వోలను వివిధ శాఖలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే వివిధ శాఖలకు మొత్తం 195 మంది వీఆర్వోలను కేటాయించినట్లు అందులో 163 మంది మహబూబాబాద్ జిల్లా వారు ఉండగా, 15 మంది ఖమ్మం, 17 జనగామ జిల్లాల వారిని మహబూబాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. అందుకు వెంటనే ఆయా శాఖల అధికారులు వెంటనే వీఆర్వోలను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ఆర్డీవోలు ఎం. కొమురయ్య, రమేష్, తహశీల్దారు నాగభవాని, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుతోనే అసలు మోసం

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 01, ప్రభాతవార్త**

అభం శుభం తెలియని వయసులో వ్యభిచార గృహంలో మగ్గుతున్న ఓ మైనర్ బాలిక జీవితంలో కొత్తకోణాలు బయట పడుతున్నాయి. అడ్డగోడలుగా ఆధార్ కార్డును అనుకూలంగా మార్చుకుని పోలీసులతో పాటు సర్వోన్నత న్యాయస్థానాన్ని మోసం చేశాడు ఆ ఫేక్ తండ్రి. ఒకే అమ్మాయికి మూడు సార్లు ఆధార్‌కార్డు మార్చడంలో కీలకంగా మారిన మూతపడిన స్కూల్ ఇచ్చిన బోనాఫైడ్ సర్టిఫికేట్ అంగభలం అర్థభలంతోనే మైనర్ అమ్మాయిని మేజర్ అమ్మాయిగా మార్చారు. ఇలా నకిలీ సర్టిఫికేట్ సమర్పించి ఆంటీస్ పెట్ బెయిల్‌తో నిందితుడు దర్జాగా తిరుగుతున్నాడు. కాగా అందరూ ఉండి అనాధలా బంధువులకు దూరంగా హైదరాబాద్‌లోని బాలల సంరక్షణ గృహంలో మైనర్ బాలిక మగ్గుతోంది. అయినా అలుపెరుగక కూతురి కోసం తనకు జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం భగీరథ ప్రయత్నం చేస్తునే ఉన్నాడు సాకిన తండ్రి.

మైనర్ బాలిక విషయంలో ఎవరి పాత్ర ఎంత

**-సాదుకున్న తండ్రి కంసాని స్వామి...**

పుట్టినప్పటి నుంచి పది పన్నెండు సంవత్సరాల వయసు వచ్చేవరకూ కంసాని మధు తండ్రి కాంసాని స్వామిగానే ఆధార్‌కార్డు ఉందని చెంబుతున్నాడు. తన సడ్డకుడు ముష్క రాజేందర్ చుట్టపు చూపుగా తీసుకెళ్లి ఆధార్ కార్డులో మొదటగా తన ఫోన్ నెం. మార్చి రెండవదిగా తన పేరు తీసేయించి అమ్మాయిని కాంసాని మధును ముష్క మధుప్రియగా, తండ్రి స్థానంలో ఉన్న తన పేరును తొలగించి గార్డియన్‌గా ముష్క రాజేందర్‌గా ఆధార్ కార్డు సంపాదించాడని తెలిపారు.

**స్కూల్ సర్టిఫికేట్‌తోనే మోసం...**

హన్మకొండ జిల్లా సిద్ధాపూర్ మండలం వంగపహాడ్ గ్రామంలోని గత ఆరు సంవత్సరాల క్రితమే మూతపడిన యూనివర్సల్ కాన్సెప్ట్ స్కూల్ నుంచి ఇచ్చిన కండక్ట్ డేట్ ఆఫ్ బర్‌నత సర్టిఫికేట్‌తోనే 2008లో పుట్టిన అమ్మాయిని 2003లో పుట్టినట్లు 2009వరకు మూడో తరగతి చదివినట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌తోనే మోసం జరిగింది. ఈ విషయంలో సంబంధిత మండల విద్యాధికారి రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో యూనివర్సల్ కాన్సెప్ట్ స్కూల్ నుంచి ఇచ్చిన కండక్ట్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ వివరాలు జిల్లా ప్రధాన విద్యాశాఖకార్యాలయంలో నమోదు లేదని అప్పటికే అట్టి స్కూల్ మూతబడి ఉందని పేర్కొన్నారు. దీంతో సర్టిఫికేట్ ఇచ్చిన స్కూల్, మార్చిన ఆధార్‌కార్డులుకూడా నకిలివేనని నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది.

**మైనర్ బాలికలతో వ్యభిచారం...**

గ్రేటరన వరంగల్ విలీన్ గ్రామాల్లో గతంలో పేరొందిన గ్రామాల్లో ఇప్పటికీ వ్యభిచారం నడుస్తుందని ప్రచారం జోరుగానే వినిపిస్తోంది. ఇలాంటి ఘటనలు ఇప్పటికీ అక్కడక్కడ బహిర్గతం అవుతూనే ఉన్నాయని, ప్రచారం కానీ ఘటనలు మరెన్నో ఉంటాయని ఏది ఏమైనా ఇలాంటి ఘనటలు చూస్తుంటే మండల కేంనరదంలో సంచలనం సృష్టిస్తోంది. మైనర్ బాలికలపై జరుగుతున్న ఘటనలు చూస్తుంటే ఇంకా ఎనకటి కాలంలో ఉన్నట్లు అనిపిస్తోందని, సామాజిక వాదులు, ప్రజా సంఘాల నాయకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం మత్తులో ఆకతాయిల హల్‌చల్

## అర్థరాత్రి వరకు బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఆకతాయిలు

## అడిగిన వారిపై పైశాచికంగా దాడులు చేస్తున్న అల్లరిమూకలు

## ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్న బాధితులు





**వరంగల్ క్రైం, ఆగస్టు 01, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో అర్థరాత్రి వరకు మద్యం సేవించి గొడవలకు దిగుతున్న ఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దేశాయ్‌పేట 80 ఫీట్ రోడ్ ప్రాంతంలో ఆదివారం రాత్రి ఓ షాపు యజమాని కాంప్లెక్స్‌లో కొందరి అల్లరిమూకలు మద్యం సేవిస్తుండగా అభ్యంతరం చెప్పిన షాపు యజమానిపై దాడులు నిర్వహించారు. గొడవ జరుగుతుండగా ఇంటి యజమానులపై, ఆపడానికి వచ్చిన పరిసర ప్రాంతాల వాసులపై దాడులు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దాడిలో గురైన బాధితులు ఓ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారని, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు బాధితుని బంధువులు చెబుతున్నారు.

**మట్వాడ ఇన్స్పెక్టర్ సీహెచ్ రమేష్**

దేశాయ్ పేటలోని ఓ ఇంటి ఆవరణలోకి అక్రమంగా ప్రవేశించి మద్యం సేవిస్తుండగా హరి ప్రసాద్ ఇంట్లో కిరాయికి ఉంటున్న వ్యక్తులు మద్యం సేవిస్తున్న యువకులను వెళ్లి పొమ్మనిఅనడంతో గొడవచేసి మద్యం మత్తులో ఉన్న యువకులు వారిని తీవ్రంగా కొట్టి భీభత్సం సృష్టించారని యువకులలో ఎండీ షారుక్, తడుగుల చక్రీ, అడుగుల పవన్ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు సీఐ తెలిపారు. కేసుపై పూర్తి విచారణ చేస్తున్నామని, మిగతా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రియుడి ఇంటిముందు ప్రియురాలి ధర్నా

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు1, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలోని నీల గట్టయ్య కుమారుడు నీల సందీప్ అనే యువకుడు చొక్కం రమ్య అనేయువతిని గత పదిహేను రోజుల క్రితం స్థానిక పోలీసుస్టేషన్‌వద్ద వివాహం చేసుకున్నాడు. వివాహం చేసుకున్న తరువాత నీల సందీప్ సదరు యువతిని వదిలి కనిపించకుండా వెళ్లిపోయాడని తన భర్త సందీప్‌ను తీసుకరావాలని తనను అత్తగారింటికి తీసుకవెళ్లాలని గత పదిరోజుల క్రితం నీల గట్టయ్య ఇంటిముందు రమ్య బైఠాయించి నిరసన వ్యక్తంచేసింది. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘ కులపెద్దలు సోమవారం నీల గట్టయ్య తన కుమారుడు నీల సందీప్‌ను తీసుకవచ్చి కులపెద్దల సమక్షంలో మాట్లాడుతానని చెప్పినట్లు తెలిపారు. కాగా, గట్టయ్య తన కుమారుడు లేడని అబద్దాలు చెబుతు ముదిరాజ్ కులపెద్ద మనుషులను దిక్కరిస్తూ



తనను ఏమి చేయలేరని బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తూ తనను, కులపెద్ద మనుషులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని రమ్య వాపోయింది. తన భర్త తనకు కావాలని, తనకు న్యాయం జరిగే వరకు మౌనపోరాటం చేస్తానని తెలిపింది.

# ప్రపంచ ఆటో దినోత్సవ వేడుకలు

**నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రపంచ ఆటో దినోత్సవాన్ని నెక్కొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఆటో ఇన్సురెన్స్ చేయించుకోవాలని మద్యం సేవిం వాహనం నడపరాదని మీ నిర్లక్ష్యపు కారణం వల్ల మీ కుటుంబాలను రోడ్లపైన వేయొద్దని ప్రాదేయపడి ప్రతి ఒక్క డ్రైవర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్, ఎంఆర్వో డివ్.వెంకన్న, ఎస్ఐ సీమా పర్విన్, తెరాసా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, సొసైటి డైరెక్టర్‌రాంచందర్, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మంలంలోని అంతర్జాతీయ ఆటో డ్రైవర్స్ దినోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆ సంఘం డివిజన్ సభ్యుడు మండల అధ్యక్షుడు ఆవునూరి కిషోర్ ఆధ్వర్యంలో పట్టణ సంఘం అధ్యక్షుడు చుక్క శ్రీకాంత్ అధ్యక్షతన ఆటో డ్రైవర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్వసర సమయాల్లో క్షేమంగా సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్పిస్తూ జీవనోపాధి పొందుతున్న ఆటో డ్రైవర్ల సేవలు మరువలేనివన్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు నేరుగా ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్‌తో కలిసి ఆమె ఆటో నడిపి పలువురిని ఆశ్చర్య పరిచారు. ముందుగా జాతీయ రహదారి నుండి సుమారు వంద ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ ఆటో డ్రైవర్లను శాలువా కప్పి సన్మానించి కేక్ కట ్ చేయడంతో స్వీట్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, వివిధ ఆటో సంఘాల నాయకులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

**చెనానరావుపేటలో....**

ప్రపంచ ఆటో దినోత్సవ వేడుకలు చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సిద్ద ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ముదురుకోల బిక్షపతి, ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, క్యాషియర్, కందిక శేఖర్, నాంపెల్లి సంపత్, బాషు, కరెడ్ల రవి, ఉప్పలయ్య, గాండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలు చేర్చాలని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడు రాష్ట్ర అడ్వాయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ పిలుపు మేరకు ఆటో డ్రైవర్స్‌ను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మోడెం విద్యసాగర్, సొసైటి చైర్మన్, గుడిపెల్లి శ్రీనివాస్‌రెడి ్డ, ఉపాధ్యక్షుడు సింగతి కార్తిక్, దొంతర సాయికుమార్, నర్సింహా, రాములు, రహీమ్, సురేందర్, సాంబయ్య, శ్రీధర్, దేవేందర్, బాలు, రాజు, రాజేష్, నరేష్, దండు రాజు, తెప్ప శంకర్, కొలిపాక సాంబయ్య, దండు జనార్ధన్, శ్రీనులు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు



## గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



**మల్హార్‌రావు, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామ సమీపంలోని మానేరులో నిర్మిస్తున్న చెక్ డ్యాం వద్ద ఆదివారం చేపల వేటకు వెళ్లిన భూపాలపల్లి మండలం గడ్డిగానిపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం రాజబాబు(25) అనే యువకుడు గల్లంతైన విషయం విధితమే. కాగా కొయ్యూరు పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం గంగారం, విలాసాగర్ గ్రామాల సమీపంలోని మానేరులో యువకుని మృతదేహం లభ్యమైనట్లుగా కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఎస్ఐ-2 ప్రశాంత్ తెలిపారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిడుగు పాటుతో దుక్కిటెద్దు మృతి



**రేగొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**

రేగొండ మండలకేంద్రానికి చెందిన ఎడ్ల పెద్ద మల్లారెడ్డి తనకు ఉన్న వ్యవసాయ భూమిలో ఎడ్లతో సోమవారం వ్యవసాయ పనులు చేసిన తర్వాత పక్కన నిలిపి వేశాడు. ఈక్రమంలో పిడుగుపడడంతో రూ.60వేల విలువ చేసే దుక్కిటెద్దు మృతి చెందినట్లు రైతు బోరున విలపిస్తు తెలిపాడు. ఈమేరకు ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశాడు.

## దొంగతనం "విఫల"యత్నం..!

**జనగామ, ఆగస్టు1, ప్రభాతవార్త:**

తాళంవేసిన ఓ ఇంట్లో దొంగతనానికి యత్నించిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఈసంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి..... జనగామ ఆర్వోబి నుంచి ఎమ్మార్వో కార్యాలయం రోడ్డులోని తాళంవేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనానికి యత్నించిన దుండగుడు ఇంటి గ్రిల్స్ కట్‌చేసి ఇంట్లోని వస్తువులు దొంగిలించుకుని పోతున్న క్రమంలో రోడ్డుపై పోలీస్‌వాహనం కనిపించడంతో దొంగిలించిన వస్తువులన్నీ ఆ ఇంటిగోడపై వదిలి పారిపోయినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని, ఈసంఘటనపై ఎటువంటి ఫిర్యాదు రాకపోవడంతో కేసునమోదు చేయనట్లు సమాచారం.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడిగా బరిగెల శివ

**ఐనవోలు,ప్రభాతవార్త**



సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడిగా ఐనవోలు గ్రామానికి చెందిన బరిగెల శివ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి జిలా ్ల అధ్యక్షులు జెట్టబోయిన విద్యాసాగర్ బరిగెల శివకు సోమవారం నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షుడిగా నియమితులైన బరిగెల శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తానన్నారు.కార్య క్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బర్ల శ్రావణ ్,జిల్లా యూత్ కన్వీనర్ వేలు ్పల అరుణ ్ ఉన్నారు.




## లైబ్రరీ భవనాన్ని పరిశీలించిన ఎంపిపి



**రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రరీ భవనాన్ని సోమవారం రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, ఎంపిడివో గుగులోతు కిషన్‌నాయక్ పరిశీలించారు. ఎంపివో పి.రామ్మోహన్ సర్పంచ్ గజ్జవెల్లి అనంతప్రసాద్, ఈసీ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి నల్లతీగల సంతోష్, కారోబార్ మహంకాళి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి



**పర్వతగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

కేసిఆర్ ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కేవిపిఎస్ ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ అన్నారు. సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అందరికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ధర్నాలు రాస్తారోకోలు సమ్మెల్యే చెయ్యరాని తెలంగాణ ఉద్యమ సమయంలో చెప్పిన కేసీఆర్ మాటలకు అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తూ అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వీఆర్ఏలకు పేస్కేల్ జీతం ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తిస్తామని శాసన సభ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన మాటకు కేసిఆర్ ప్రభుత్వం కట్టుబడి వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా తక్షణమే గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు జెరిపోతుల భాస్కర్, వీఆర్ఏ మండల జెఏసి జిల్లా కన్వీనర్ డీ.రాజు, మండల అధ్యక్షులు పి.రమేష్, ఉపాధ్యక్షులు ఏ.విజేందర్, కార్యదర్శి టి.కొమురయ్య, సహాయ కార్యదర్శి సిహెచ్ కోశాధికారి ఎన్.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలికల్మశ నాశ అఖండ హరినామ సంకీర్తనము

**జనగామ కల్చరల్, ఆగస్టు1, ప్రభాతవార్త:**

జనగామ పట్టణంలోని స్థానిక బాణాపురం హనుమాన్ దేవాలయంలో 67సంవత్సరాల నుంచి హరేరామ హరేకృష్ణ భజన తాళసప్తాహం ప్రతీ సంవత్సరం ఏడురోజుల పాటు హరినామ సంకీర్తనం మారుమోగుతుంది. నేడు శ్రావణ శుక్ల పంచమి మంగళవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని బాణాపురం దేవాలయ చైర్మన్ విజయ్‌కుమార బజాజ్ తెలిపారు. ప్రతీరోజు హావనంలో కూర్చున్న వారికి ఈసారి ఉచితంగా పాల్గొనాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్ణయించారు. కావున భక్తులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతీరోజు అన్నప్రసాద వితరణ కూడా జరుగుతుందని, సనాతన ధర్మాన్ని రక్షించే మహాత్కార్యంలో పాల్గొని మీవంతు చేయగలరని కోరారు.

## రోటరి క్లబ్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు

**రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

రోటరి క్లబ్ ఆఫ్ వరంగల్, ఇన్నర్ వీల్‌క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో కొండూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఓరల్ హైజిన్‌డేను పురస్కరించుకొని విద్యార్థులకు దత పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగారాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పాల్గొని మాట్లాడుత పేద పాఠశాల విద్యార్థి విద్యార్థులు దంత పరీక్షలు చేసుకోవాలని అన్నారు. అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరి క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ శివాని సౌమ్య, మాట్లాడుతూ దంత సమస్యలు రాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరి క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం డా.శివాని, సౌమ్య మాట్లాడుతూ దంత సమస్యలు రాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల బాలబాలికలకు టూత్ పేస్ట్, బ్రెష్షులు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శ్రీదికొండ నరసింహారావు, తోట వెంకట నాగరాజు, బండి మాన్‌మోహన్‌రెడ్డి, ఇన్నర్‌వీల్ అధక్షులు బండారి భార్గవి, సెక్రటరి సుమన్, మాన్యర్, కురుమెల్లి, విజయ్, గోపాల్‌రావు, గ్రామ సర్పంచ్ సరిత రవీందర్, హెచ్ఎం సత్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణి



**రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని మొరిపిరాల గ్రామంలో వినాయక గోశాల ఆధ్వర్యంలో పది మంది నిరుపేద రైతులకు ఇరవై గోవులను పంపిణి చేయడం జరిగింది. తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులు పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రీయ పద్దతిలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందవచ్చుని దీని వల్ల పశువులను, పశుసంపదను కాపాడిన వారమవుతామని అన్నారు.రసాయన ఎరువులు, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూసారం తగ్గి ఎన్నో నష్టాలు సంభివిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు గోవులను పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, సురేందర్, అజయ్, మోడి, సర్పంచ్ యాదమ్మ, గోశాల నిర్వాహకులు మంజ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

వర్ధన్నపేట ఏసీపీగా నూతనగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును రాయపర్తి మండల కా ంగ్రెస్ పార్టీ నాయకులు ఉళ్లెంగుల యాదగిరి, గొబ్బెట బాబులు సోమారం ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 75రోజుల స్వాతంత్ర్య ఉత్సవాలు

**జనగామ టౌన్, ఆగస్టు1, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య భారత్ ఏర్పడి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతీ విద్యార్థికి స్వాతంత్ర్యపోరాట త్యాగాలను, స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను, స్వాతంత్ర్య భారత్‌లో విద్యార్థి పాత్ర అంశాలను జనగామ జిల్లా విద్యార్థులందరికి చేరేలా వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్(వీఎస్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో 75రోజుల స్వాతంత్ర్యఉత్సవాలు సోమవారం నుంచి అక్టోబరు 2 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పోస్టర్‌ను జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల హైస్కూల్ నందు కల్నల్ డాక్టర్ భిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గొప్ప వ్యక్తి ఎవరు అని ప్రశ్నించగా ఒక విద్యార్థి సైనికుడని, మరొకరు రైతు అని, మరొకరు టీచర్ అని చెప్పడం ఎంతో ఆనందనీయమని ఆయన అన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ఎఫ్‌నాయకులు భింగి కార్తిక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి


### 8వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



**రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేసీ చైర్మన్ నాగుల రామ్మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామి ఇచ్చి చాలా కాలం అయినప్పటికి వీఆర్ఏలు సమస్యలను పట్టించుకోకపోవడం చాలా బాదాకరమని ఆయన అన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని ఆయన అన్నారు. వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 30 వేల మంది వీఆర్ఏలు ఏర్పారని ఏడు రోజులుగా నిరవదిక సమ్మెలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాదాకరమన్నారు. వీఆర్ఏల నిరవదిక సమ్మెకు రేషన్ డీలర్లు మీ సేవ నిర్వాహకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు చిలుముల వెంకన్న, మహంకాళి యాకయ్య, రాజ్‌కుమార్, గాదె అనిత, సోమిరెడ్డి, ఆనందం, రాజు, శిరీష, శ్రీను, మహేంద్ర, ఆరోగ్యం, ప్రశాంత్, రేషన్ డీలర్లు పంచాక్షరి భాస్కర్ ఉపేందర్,సోమయ్య, లింగయ్య, మీసేవ నిర్వాహకులు రమేష్, సోమేశ్వర్, ఎల్లగౌడ్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పర్వతగిరి పోలీసులు



**పర్వతగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

పర్వతగిరి పోలిస్టేషన్ పరిధిలో గల ఎనుగల్ గ్రామంలో 18 సీసీ కెమెరాలు వరంగల్ సీపీ తరుణ్‌జోషి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీసీపీ ఈస్ట్‌జోన్ వెంకటలక్ష్మి అన్నారు. మామునూరి ఏసీపీ నరేష్‌కుమార్, పర్వతగిరి సిఐ శ్రీనివాస్, పర్వతగిరి ఎస్ఐ దేవేందర్, గ్రామసర్పంచ్ సంధ్య, నరసింహం, ఎంపిటిసి మల్లయ్య, గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాల నియంత్రించవచ్చని సీసీ కెమెరా నిఘా నేత్రంలా ఉండి ప్రతి చిన్న సంఘటనను కెమెరాలో బంధించడం ద్వారా దొంగలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు తదితరమైనవి నియంత్రించవచ్చున్నారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దాతలను సన్మానించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగాఉండాలి

## సీఐ శ్రీనివాసరావు

**శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సైబర్‌నేరాలపట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు ఫోన్‌లో ఎవరికి చెప్పకూడదని, వాట్సప్ మెసేజ్‌లలో బ్లూకలర్‌కు సంబంధించి లింకులు వస్తే వాటిని ఓపెన్ చేయకూడదని, ఎవరైనా క్యూఆర్ కోడ్‌ని పంపిస్తే వాటిని స్కాన్ చేసి మోసపోకూడదని తదితర విషయాలపై సైబర్‌నేరాలపట్ల అవగాహన నిర్వహించారు. ఎవరైనా సైబర్‌నేరాలకు గురైతే 1930కి కాల్‌చేసి వెంటనే



తెలియచేయాలని, ప్రతీ ఒక్కరు తమ తల్లిదండ్రులకు కూడా ఈ నేరాలపట్ల తెలియచేయాలన్నారు. సదస్సులో ఎస్ఐ వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ శిబిరం సందర్శించిన ఎంఈవో



**దామెర, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని మండల విద్యాశాఖాధికారి రమాదేవి సూచించారు. మండలంలోనీ ఊరుగొండ జడ్పీఎస్ఎస్ లోనిర్వహిస్తున్న దామెర మండల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో రమాదేవి సోమవారం సందర్శిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు ఆశించిన స్థాయిలో లేవని సూచించడం జరిగిందని, విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకు తొలిమెట్టు అనే కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. మౌళిక భాషా, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంను ఆగస్టు 15నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నందున ఉపాధ్యాయులకు మూడురజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. కోర్సు డైరెక్టర్ ఎస్.లక్ష్మి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను తరగతి బోధనలో అమలు పర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌పీలు అబ్దుల్‌సత్తార్, శరత్, సతీష్, రఫీక్, అహ్మద్ పాల్గొన్నారు.

# మండలంలో తల్లిపాల ప్రాముఖ్యతపై చైతన్యకార్యక్రమాలు




**శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

మండలంలో వారం రోజులు తల్లిపాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామపంచాయతీ మండల బ్లాక్, శాయంపేట మండలకేంద్రంలో తల్లిపాల వారోత్సవానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని ప్రతీ ఒక్కరు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని సూచించారు. బిడ్డపుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు తాగిస్తే అందులో వ్యాధినిరోధకశక్తి ఉంటుందని, పిల్లలకు ఎలాంటి జబ్బులు రావని, ఆరునెలల తరువాత అదనపు ఆహారం మొదలుపెట్టాలన్నారు. పిల్లలకు రెండుసంవత్సరాల వరకు తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## లయన్ ప్రతాప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డయాబెటిక్ శిబిరం

**బచ్చన్నపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:**

లయన్ ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి పూర్వ రీజియన్ చైర్‌పర్సన్‌పుట్టిన రోజు సందర్భంగా పోచన్నపేటలో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలో 105మంది పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేయడం, డయాబెటిక్ శిబిరంనిర్వహించడం జరిగిందని, అలాగే కస్తూర్బా పాఠశాలలో 165మంది విద్యార్థులకు, అంగన్‌వాడీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమలో పూర్వ రీజియన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జోనల్‌చైర్‌పర్సన్ జిల్లా రాజేశ్వర్, చార్టర్‌ప్రెసిడెంట్ బోడకుంటి మల్లయ్య, పూర వ్రైసిడెంట్ మేకల రంగారెడ్డి, సెక్రటరీ ఫిరోజ్, బేజాడి సిద్దులు, సర్పంచ్ మంజుల మల్లేశం, మహేందర్‌రెడ్డి, మల్లేశం, కిష్టయ్య, రవీందర్‌రెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.



# వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలి



**శాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నాయకులు మామిడి రమేష్, బొట్లకుమార్ అన్నారు. గతకొద్దిరోజులుగా వీఆర్‌ఏలు చేపడుతున్న రిలేనిరాహారదీక్షలకు కేవీపీఎస్‌నాయకులు మద్దతుతెలిపారు. అనంతరం కేవీపీఎస్‌నాయకులు మాట్లాడుతూ పేస్కేల్ విధానాన్ని వీఆర్‌ఏలకు వర్తింపచేయాలని, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలన్నారు. వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించేంత వరకు వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాలిక మహేందర్, ఒంటేరు మహేందర్, శ్వేత పుల్లమ్మ, సుధాకర్, రామకృష్ణ, సునీల్, రవి, శ్రీను, సాయిలు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలి..

**జఫర్‌గడ్, ఆగస్టు1, ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్కరైతు సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. సోమవారం జఫర్‌గడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సంతోష్‌మాత గోశాల ఆధ్వర్యంలో పరిధిలో 10మంది రైతులకు 20లేగ దూడలు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులు పెంచడం వలన వాటినుంచి వచ్చే పేడ, మూత్రం ద్వారాసేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడులు చేకూరుతాయని అదేవింగా గోవును పశుసంపదను కాపాడిన వారమవుతామని భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకరమైన సమాచారాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆగస్టు 15జెండా ఆవిష్కరణకు ప్రతీ కుటుంబానికి గోశాల తరపున పంపిణీ చేపిస్తానని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సురేందర్ అజయ్‌మోడి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, గోశాల నిర్వాహకులు భానోత్ గణేష్, రైతులు పాల్గొన్నారు.






# మైక్రో బయాలజీలో ఈర్ల రాకేష్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు ఈర్ల రాకేష్ డాక్టరేట్ సాధించారు. ఈమేరకు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి రాకేష్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. "డైవర్సిటి ఆఫ్ అంటి మైక్రోబియల్‌ఏజెంట్స్ ఫ్రమ్ ఆక్టినోమైసటెస్ ఆఫ్ ఆదిలాబాద్ ఫారెస్ట్, తెలంగాణ స్టేట్, ఇండియా" అనే అంశంపై మైక్రో బయాలజీ విభాగ సహా ఆచార్యులు డాక్టర్ పెద్దబోయిన వెంకటయ్య పర్యవేక్షణలో రాకేష్ పరిశోధన పూర్తిచేశారు. హన్మకొండ జిల్లా నడికూడ మండలం, కౌకొండ గ్రామానికిచెందిన రాకేష్ ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# టెక్నికల్ ఎడ్యుకేషన్ అవార్డు సాధించిన ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులు..

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



కేయూ ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులు టెక్నికల్ ఎడ్యుకేషన్ అవార్డు -2021 సాధించారు. ప్రనతీ సంవత్సరం ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారు ఈ అవార్డును ప్రధానం చేస్తుంది. 2021సంవత్సరానికి గాను ఈ అవార్డును ఇంజనీరింగ్ కాలేజీ విభాగంలో తనకు లభించిందని, ఆచార్య టి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కింద ఒకప్రశంసపత్రం జ్ఞాపికను ఆగస్టు చివరి వారంలోకాని సెప్టెంబరు మొదటి వారంలో జరుగు కార్యక్రమంలో అందుకోనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఇస్తారని తెలిపారు. వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి.శ్రీనివాసులును అభినందించారు.

# ఘనంగా ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త**

ఆగస్టు 1 ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం టిఎడీయు అండ్ నవ తెలంగాణ ఆటో యూనియన్ టిఆర్ఎస్‌కెవి(అనుబంధ)వారి ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం నర్సంపేట పట్టణంలోని ఆటో కార్మికులందరితో కలిసి కేక్ కట్ చేసుకొని వేడుకలు జరుపుకుని శుభాకాంక్షలను తులియచుయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర నాయకురాలు, జిల్లా అధ్యక్షులు అండ్ నాయకులు, అటో యూనియన్ అధ్యక్షులు, టిఎడీయు యూనియన్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నోటి పరిశుభ్రతను పాటించాలి : డాక్టర్ శీతల్



**నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు నోటి పరిశుభ్రతను సరిగ్గా పాటించడం ద్వారా అనారోగ్యాల భారిన పడకుండా ఉండవచ్చని పంటి వైద్య నిపుణులు శీతల్ అన్నారు. సోమవారం నోటి పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు రోటరి క్లబ్ నర్సంపేట వారి ఆధ్వర్యంలో డా.శీతల్ పర్యవేక్షణలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే విద్యార్థులకు దంత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు, దంత పరిరక్షణలపై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ అధ్యక్షులు గుడిపూరి పవన్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్దెల్లి సతీష్‌కుమార్, స్థానిక అంగన్వాడి టీచర్ నల్లా భారతి, ఇరుకు కోటేశ్వర్‌రావు, రోటరిక్లబ్ ప్రధాన కార్యదర్శి బాదం రంజిత్‌కుమార్, కే.భూపాల్‌రావు, శ్రీరామ్‌కిరణ్, ఆర్.సాంబారెడ్డి, అంగన్వాడి ఆయా పైండ్ల సునిత,సమ్మక్క,తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడికి ఆర్థిక సహాయం



**నర్సంపేట,ఆగస్టు 01, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మచ్చపూర్ గ్రామానికి చెందిన దూలం శ్రీకాంత్ గౌడ్‌కు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్‌ను అందించినట్లు తెలంగాణ గౌడ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జెఏసి రాష్ట్ర అధికార ప్రతినిధి అనంతు రమేష్ గౌడ్ అన్నారు.నర్సంపేట కార్యాలయంలో సోమవారం బీసీ కార్పొరేషన్ నుండి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.15 వేల చెక్కును శ్రీకాంత్ గౌడ్ కు అందించడం జరిగిందన్నారు.శ్రీకాంత్ గౌడ్ తాడి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయలైన విషయం బీసీ కార్పొరేషన్‌కు తెలపడ ం జరిగిందన్నారు. విషయంపై స్పందించి ఆర్థిక సహాయం మంజూరు చేసిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ అండ్ తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం గౌడ్,కార్పొరేషన్ ఎండీ.ఉదయ్ రపకాష్ ,సీనియర్ అసిస్టెంట్స్ పాముకుంట్ల రవీందర్ గౌడ్,పిల్లల సతీష్ గౌడ్ లకు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ అనుబంధం యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీరాం గౌడ్,మచ్చపూర్ గౌడ సంఘం డైరెక్టర్ బత్తిని భాస్కర్‌గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్,సొల్తీ రాజు,వల్గుల రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

### వీఆర్ఏల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు

**ఎల్కతుర్తి, ఆగష్టు 01, ప్రభాతవార్త**

తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు తమ డిమాండ్ల కోసం గత ఎనిమిది రోజుల నుంచి దీక్ష చేస్తున్నక్రమంలో సోమవారం వీఆర్ఏలు వంటావార్పు చేసి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ వంటా వార్పు చేస్తున్నామని తమ డిమాండ్లను నెరవేర్చడానికి ఉద్యోగం ఆగదని ఇలాంటి వారి వంట కార్యక్రమాలతో పాటు నడిరోడ్డుపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించుటకు వెనకాలమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ రవీందర్ రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ సునీత ఆర్ఐలు సంఘీభావం తెలుపుతూ వాళ్ల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు విష్ణు, నర్సింహులు, బొకూరి రవీందర్, బొంత ఈశ్వరీ ఉపేందర్ కుమారస్వామి, కర్రే స్వాతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**

వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏల వరంగల్ జిల్లా జేఏసి కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేయుటకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 8వ రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శాంతియుత నిరసన సమ్మెను కొనసాగించారు. ఇట్టి సమ్మెలో వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు.ఇట్టి డిమాండ్ ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్ఏలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల జెఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్టుటూరి రవికుమార్, సెక్రటరి జనరల్ మహమ్మద్, ఖాసీం, మహమ్మద్ సహారా తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు చేపట్టిన సమ్మెకు మండల అధ్యక్షుడితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలివెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, రూపిక శ్రావణ్‌కుమార్, కందిక ప్రవీణ్‌కుమార్ తదితరులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు. కాగా బీఎస్‌పి డివిజన్ బాధ్యులు డేగల శ్రీనివాస్, జిల్లా మహిళా కన్వీనర్ సుభద్ర, డివిజన్ ఉపాధ్యక్షుడు బుర్రి సాగర్, మాసాని రమేష్, మండల కన్వీనర్ ఒంటరి రాములు దీక్షకు సంఘీభావం తెలిపారు.

**నల్లబెల్లిలో....**

వీఆర్ఏలు చేపట్టిన సమ్మె సోమవారానికి 8వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చి పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం వంట వార్పు కార్యక్రమం చేపట్టి వీఆర్ఏలు తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కడియాల మనోహర్, లింగయ్య, నారాయణస్వామి, సమ్మయ్య, రమేష్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోల్ల కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు భవన కార్మికులు, సిఐటియు, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి







ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, కొలిపాక బిక్షపతి, కొమ్మలక్ష్మయ్య, రమేష్, బాబు, శ్రీనివాస్ బొజ్జ సంపత్, సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు అక్కపెల్లి సుధాకర్, సాంబయ్య, ఓదేలు, ఈ సమ్మెలో సారయ్య, పర్లపెల్లి రవీందర్, దాసరి సారంగం, పైడి, సుద్దపల్లి రాజు, ఎల్లయ్య, గై.నాగరాజు, రంజిత్, స్రవంతి, శ్రీనివాస్, బిక్షపతి, సుధాకర్, స్వామి, శ్రీలత పాల్గొన్నారు.

## లింగాపురంలో మొహరం వేడుకలు ప్రారంభం

**చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రతి యేటా ముస్లిం సోదరులు ఇట్టి వేడుకను ఎంతో వైభవంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా గ్రామంలోని మజీద్ వద్ద ముస్లింలు పీరీలను ఏర్పాటు చేశారు. వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌పాషా, హుస్సేన్, యాకుబ్, హమీద్, అనిఫ్, సలీమ్, సాదిత్, సలీమ్, హైమత్ పాల్గొన్నారు.



# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తుల సహకారం : ఎస్ఐ రాజారాం



**నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

అపరిచిత వ్యక్తుల పట్ల ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండటంతో పాటు అలాంటి వ్యక్తులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం గ్రామస్తులకు సూచించారు. మండలంలోని నందిగామ గ్రామంలో సోమవారం వరంగల్ పోలీస్ కమీషనరేట్ తరుణ్‌జోషి ఆదేశానుసారం సీసీ కెమెరాల ఏర్పాటు అపరిచిత వ్యక్తులపై సమాచారం పోలీసులకు అందించే కార్యక్రమాలపై గ్రామస్తులకు స్థానిక సర్పంచ్ నాగులగాని సతేంద్రనాగేశ్వర్‌రావు అధ్యక్షతన ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు కూడలిలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాలలో జరిగే అనేక దోపిడి దొంగతనాలు, ఘర్షణలకు సంబందించిన ఘటనలు సీసీ కెమెరాలో రికార్డు అవుతాయని దీంతో ఆ నేరస్తులను గుర్తించి గ్రామస్తులకు నేరస్తుల భారి నుండి రక్షింపడే వీలు కలుగుతుందని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని అందించకూడదని అదేవిధంగా అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని ఆయన సూచించారు. గ్రామస్తుల సహకారంతో వారం రోజుల్లో నందిగామ గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార ్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ ఆకుల రవీందర్, ఉపసర్పంచ్ కిష్టోజు బ్రహ్మాచారి, గ్రామస్తులు చెట్టుపెల్లి దామోదర్, యాదగిరి, వెంకటరాజాం, పవన్, మోహన్, శంకర్, కుమారస్వామి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కోసం పాటుపడాలి

**నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండలంలోని కేశవపురం ప్రాథమిక ఆసుపత్రిలో సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కోసం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో కొత్త పరికరాలు అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో



కృష్ణప్రసాద్, ఎంపిటిసి సుమన్, డా.స్వప్న, వైద్య సిబ్బంది ఉన్నారు.

## వీఆర్ఏల రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ మద్దతు

### వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి

*వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :*

వీఆర్ఏల జేఏసి రిలే నిరాహార దీక్షకు కా ంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల కమిటీ తమ పూర్తి మద్దతును ప్రకటించింది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం దీక్షా శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత ్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పే స్కేలు వర్తింపు చేయాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బూర్గుపేట సర్పంచ్ సేద సారంగం, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి జంగిలి రవి, సీనియర్ నాయకులు మిల్కురి ఐలయ్య, పల్లె జయపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, కట్ల రాజు, జనగాం నాగరాజు, సాల్సని రవీందర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, నాగవెల్లి, సత్యనారాయణ, పవన్ కుమార్ పాల్గొన్నారు.



## రిలే నిరాహార దీక్షకు జీపు ఆటో యూనియన్ మద్దతు

*వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :*

లక్ష్మీదేవిపేట గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షకు లక్ష్మీదేవిపేట సాధన జీపు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పోరిక సీతరాం నాయక్ మాట్లాడుతూ లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కోరారు. త్వరలో ఆటో జీపు యూనియన్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ఆటో, జీపు వాహనాలతో నూతన మండలం కోసం లక్ష్మీదేవిపేట నుండి ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, ఎంబటి సదయ్య, అంతగిరి రాజు, కొండ శంకర్, భద్రయ్య, వినోద్, తిరుపతి, చెన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అడవిరంగాపూర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ వరంలాంటిది

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :*

సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపూర్ గ్రామానికి చెందిన బుక్క శంశాంక్ కు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చొరవతో రూ.15 వేలు సిఎంఆర్ఎఫ్ మంజూరు కాగా గ్రామస ర్పంచ్ మేకల మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ఈ స్కీములో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందవచ్చునని రమణా రెడ్డి తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుందారపు మధూకర్, టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు ఊడుగుల వెంకటస్వామి, మల్లయ్యపల్లె సర్పంచ్ జాటోతు జగరాం, నాయకులు గుమ్మడి లింగయ్య, మిల్కూరి మహేందర్, అంగజాల రాజయ్య, గుమ్మడి రాజేందర్, ఉట్నూరు వెంకట నర్సయ్య, కదారి సంతోష్, మండల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపల్లిని మండలంగా ప్రకటించపోవడం దారుణం

### వైఎస్సార్‌టిపి జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి

*ములుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించకపోవడం దారుణమని వైఎస్సార్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్లంపల్లిని మండలం చేయాలంటూ ఆరు రోజులుగా మండల సాధన సమితి పేరుతో దీక్ష చేపడుతుండగా ఆయన సోమవారం సందర్శించి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల సందర్భంగా ములుగులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం కేసిఆర్ హామీ ఇచ్చారని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో 13 మండలాలు చేసిన ప్రభుత్వం మల్లపల్లిని మండలం చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. ములుగు జడ్పీ చైర్మన్ స్వగ్రామం మల్లంపల్లి కాగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి మాట్లాడుతూ మల్లంపల్లిని మండలంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, తాడ్వాయి మండల అధ్యక్షులు బాగే నరసింహులు, ఎల్లబోయిన భిక్షపతి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

### నల్లగుంట సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్ రెడ్డి

*వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ్దేవిపేటను మండలంగా ప్రటించాలని నల్లగుంట గ్రామ సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోనే అతిపెద్ద గ్రామంగా పేరున్న లక్ష్మీదేవిపేట మండలంగా అన్ని రకాల అర్హతలు ఉన్నాయని, దళిత గిరిజనులు, నిరుపేదలు ఉన్నందున మండలం ఆవశ్యకత ఉందని ఆమె అన్నారు. గ్రామం పరిధిలో సుమారు 15 గ్రామాలు ఉన్నాయని, అన్ని వనరులున్న లక్ష్మీదేవి పేట గ్రామాన్ని మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆమె తెలిపారు.






## లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

### నర్సింగాపూర్ సర్పంచ్ పోలం లక్ష్మయ్య

*వెంకటాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించి ప్రజలకు సౌకర్యం చేయాలని నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పోలం లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం లోతట్టు గిరిజన గ్రామాలకు కేంద్ర బింధువుగా ఉందని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి లోతట్టు గ్రామాల ప్రజలు పోవాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. అన్ని రకాల వనరులుండి 15 గ్రామాలు ఉన్న ఈ ప్రాంతాన్ని మండలంగా ప్రకటించాలని ఆయన తెలిపారు.

## విఆర్ఏల సమ్మెకు ఆటో డ్రైవర్లు మద్దతు

*వాజేడు ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినటువంటి పే స్కేలు జీవోను మరియు అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్స్, 55 సంవత్సరాలు



పైబడిన వీఆర్ఏలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా హామి ఇవ్వడం జరిగిందని, ఈ హామీలు అమలుకోసం వాజేడు మండల కేంద్రంలో విఆర్ఏల(8వ) రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వంట వార్పు, కార్యక్రమం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో యూనియన్ వాజేడు మండల శాఖ వారు పెద్ద ఎత్తున తరలి వచ్చి గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని, వారు ప్రభుత్వనికి ప్రజలకు వారి చేస్తున్న శ్రమను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వాజేడు మండల ఆటో యూనియన్ అధ్యక్షులు నల్లబోయిన సర్వేశ్వరరావు, లెగల ప్రవీణ్, నాగేంద్ర, హుస్సేన్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపినారు. మరియు తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబు, జిల్లా నాయకులు ముగల రమేష్, తదితరులు పాల్గొని విఆర్ఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్ల దినోత్సవం జెండా ఆవిష్కరణ....

*వాజేడు ప్రభాతవార్త :*

ఆటో డ్రైవర్ల దినోత్సవం సంధర్భంగా వాజేడు మండల ఆటో డ్రైవర్‌లు జగన్నాధపురం వై జంక్షన్ నందు జెండా ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వాహిచారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు నల్లబోయిన సర్వేశ్వరరావు, మండల అధ్యక్షుడు లేగల ప్రవీణ్, షేక్ హుస్సేన్, వీరస్వామి, రాంబాబు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# థలసేమియా వ్యాధిగ్రస్తులు చేయూతనివ్వండి

**- వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి**

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 01, ప్రభాతవార్త:** యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి థలసేమియా వ్యాధిగ్రస్థుల జీవితకాలాన్ని పెంచాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. థలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితులకోసం హన్మకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో సుబేదారిలోని రెడ్ క్రాస్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్‌జోషి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతతో పాటు పోలీస్ సిబ్బంది, అధికారులు సైతం స్వచ్ఛందంగా రక్తదానం చేయడంలో వారిని ప్రోత్స హించే విధంగా వరంగల్ పోలీస్ కమీషనర్ మొదట రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికేట్లను అందచేశారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ థలసేమియా వ్యాధిగ్రస్థుల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని, శాంతి భద్రత పరిరక్షణతో పాటు, సేవా కార్యక్రమాల్లోను వరంగల్‌పోలీసులు ముందుంటారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ కిరణ్‌కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, సుబేదారి, కేయూసి ఇన్స్పెక్టర్ ఎ. రాఘవేందర్, కేయూసి ఇన్స్పెక్టర్ పి. దయాకర్, ఎస్సైలు ఉమ, రాజ్‌కుమార్, రమేష్, నినీష రెడ్డి, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# పల్లెల్లో పారిశుద్ధ్యం నిత్యం కొనసాగాలి

**నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రతి పల్లెల్లో పచ్చదనం పారిశుద్ధ్యం నిత్యం కొనసాగుతూ ఉండాలని డీఎల్‌పివో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి, రామథీర్ధం, రంగాపురం గ్రామాలలో ఆయన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు సిబ్బందికి సూచనలు చేయడంతో పాటు స్థానికులతో మాట్లాడారు. ముఖ్యంగా గ్రామపంచాయతీల్లో పచ్చదనం, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి పెట్టి ప్రజలందరు నిత్య స్వచ్చత పాటించే విధంగా వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఏదైన సాధ్యమై గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. స్మశానవాటికి అంగన్‌వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల లాంటి ప్రాంతాల వద్ద పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. జనావాసాల మధ్య బురద గుంతలు లేకుండా చేసి పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన



పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులు ప్రభలకుండా నిత్యం ఫాగింగ్, బ్లీచింగ్ ఫౌడర్ పిచికారి చేస్తూ ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లునావత్ వెంకన్న, కలకోటి కిరణ్, చీకటి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, రవి, మల్టీ పర్పస్ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆటో ట్రాలీ డ్రైవర్ల దినోత్సవం

**- ఉమ్మడి జిల్లా ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు జరుపుల వీరస్వామి**



**వరంగల్, ఆగష్టు 01, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రపంచ ఆటో ట్రాలీ డ్రైవర్ల దినోత్సవం విజయవంతంగా ముగిసాయని ఉమ్మడి జిల్లా యూనియన్ అధ్యక్షుడు జరుపుల వీరస్వామి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌లనుద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యమనేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని, భవిష్యత్‌లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని నగరంలోని అన్ని ఆటో అడ్డాలలో మౌలిక మౌలిక వసతుల కోసం కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తుందని, లైసెన్స్ బ్యాడ్జ్ ఉన్న ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని నగరంలోని అన్ని ఆటో అడ్డాలలో మౌలిక వసతుల కోసంకృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, లైసెన్స్ బ్యాడ్జ్ ఉన్న ఆటో డ్రైవర్‌లు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గందె కల్పన నవీన్, జనరల్ సెక్రటరీ సురేష్ ఆటో యూనియన్ నాయకులు కే.నరేందర్, కే.అశోక్, స్వామి, వి.రమేష్, చంద్రమౌళి, ఎం. కిరణ్, వి.శ్రీను, కె.కృష్ణ, జి. రమేష్, కే.శ్రీను, జి.దయాకర్, ఎం. శ్రీను, జి. బిక్షపతి, ఆర్. బాబు, జి. రజినీకాంత్, జి సుధాకర్, వి. రవి, ఎ. సాయి, ఎస్ చింటూ ఎం. పవన్, సీహెచ్ నాగరాజు, డి.రమణ, బి ఐలయ్య, ఎస్ . వినోద్,ఎం. ఐలయ్య ఎం. ప్రవీణ్ సోమేశ్, ఎండీ జాహిర్, బి. రాకేష్, ఎం. పరమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు భాగుండాలి డీఆర్‌డీఓ అధికారి రవి



**ఎల్కతుర్తి, ఆగష్టు 01, ప్రభాతవార్త:** మండలంలోని కేశపూర్ చింతలపల్లి ఉపాధిహామీలో భాగంగా వివిధ గ్రామాలను సందర్శించిన హన్మకొండ జిల్లా డీఆర్‌డీఓ అధికారి రవి గ్రామాలను సందర్శించి అనంతరం మాట్లాడారు ఉపాధి హామీలో పూడిక తీసే పనులను సందర్శించి అమృత సరోవర్ పేరున్నందున ఆగస్టు 15న ప్రతి గ్రామంలో చెరువు కట్టలపై జాతీయ జెండాలను ఎగరవేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విజయలక్ష్మి టీ.ఏ అర్చన సౌజన్య గ్రామ కార్యదర్శులు రాజు నాయక్, సతీష్ సంపత్, ఎస్‌బీఎం ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

# గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రికేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**రఘునాథపల్లి, ఆగస్టు1, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే సీఎం కేసీఆర్ లక్ష్యమని, టీఆర్ఎస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృది సాధ్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ లక్ష్మీతండాలోని రామచంద్రగూడెం గ్రామంలో సీడీపీ నిధుల నుంచి రూ.పదిలక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మీతండాలోగల క్రీడాప్రాంగణాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో తండా సర్పంచ్ పయ్యావుల లావణ్య-కుమార్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం మణికంఠ, తెరాస మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేస్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి టి.వెంకటేశ్‌యాదవ్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, సమన్వయ కోఆర్డినేటర్ మడ్లపల్లిసునీత, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, లక్ష్మీతండా ఉపసర్పంచ్ ముడావత్ రవి, ఎంపీటీసీ శాగ నాగరాజు, ఎంపీడీవో హాషీం, పీఆర్‌ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

# అధికారుల ఆదేశాలతో బొంతు పొదల తొలగింపు



**మహాముత్తారం, ఆగష్టు 1, ప్రభాతవార్త:** మహాముత్తారం మండలంలోని మహబూబ్‌పల్లి-పోలారం గ్రామాల మధ్య బొంతు పొదలు ప్రధాన రోడ్డుపై అడ్డంగా పడ్డ బొంతు పొదలు అనే 'వార్త' కథనానికి స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు బొంతు పొదలను తొలగింపజేపించారు. సోమవారం 'వార్త' దిన పత్రికలో ప్రచురితం కాగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బొంతు తొలగించి రవాణా సౌకర్యానికి వెసులుబాటు కల్పించారు. దీంతో వార్త పత్రికలో కథనాన్ని ప్రచురించి సమస్య పరిష్కారం అయ్యేలా చేసినందుకు 'వార్త' పత్రికకు ఇరు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలు సాధనకై కృషిచేయాలి: డీఈవో రాము



**బచ్చన్నపేట, ఆగస్టు1, ప్రభాతవార్త:** బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం డీఈవో రాము సందర్శించారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ కోవిడ్‌కారణంగా దాదాపు రెండుసంవత్సరాల విలువైన సమయాన్ని పిల్లలు కోల్పోయారని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పడిపోయాయని, వారి తరగతి వారీగా సాధించే సామర్థ్యాలు సాధనకై కృషిచేయాలని దీనికంటే ముందుగా వారి స్థాయిని బేస్‌లైన్ టెస్ట్ ద్వారా గుర్తించి వాటికి అనుగుణంగా వివిధ రకాల ప్రణాళికలు రచించుకుని కృత్యాలు లేదా బోధన వ్యూహాలు రూపొందించుకుని బోధించాలని, మెరుగైన ఫలితాలు సాధించే వరకు జిల్లా మండల విద్యాశాఖలు విశ్రమించరాదని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను ఎంఈవో భగవాన్, నోడల్ హెచ్‌ఎం డీవీఎల్ మూర్తి, డీఆర్‌పీ రామరాజు, ఆర్‌పీలు రఘుమూర్తి, శ్యామ్‌మోహన్‌రాజు, పరిశరామన్,సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధన ఎంచుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గడ్, ఆగస్టు1, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువు దేవుడితో సమానం అని, ఈస్థాయిలో మీ ముందు ఉండి మాట్లాడుతున్నానంటే ఇది ఉపాధ్యాయులు పెట్టిన భిక్షా అని, చదువు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలనురెసిడెన్షియల్ పాఠశాలలను కూడా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తయారుచేయడం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకుని ఆ లక్ష్యసాధనకోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జురి రాజు, వైస్‌ఎంపీపీ కొడారి కనకయ్య, నియోజకవర్గ క్లస్టర్ కమిటీ ఇన్‌చార్జి పసునూరి మహేందర్‌రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ కడారి శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, పెంతల రాజ్‌కుమార్, సర్పంచ్ తాటికాయల అశోక్, మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవితరెడ్డి, కుల్లరాజు పాల్గొన్నారు.



# పట్టణ ప్రగతిలో గుర్తించిన సమస్యలను సకాలంలో పూర్తి చేయాలి

**-నగర మేయర్ గుండు సుధారాణి -జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య**



**వరంగల్, ఆగష్టు 01, ప్రభాతవార్త:** పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని నగర మేయర్ గుండు సుధారాణి కమీషనర్ ప్రావీణ్యలు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రగతి సాధారణ నిధుల కింద గత 3 విడతలలో పట్టణ ప్రగతి పనులు, నగర బాట పనుల పురోగతి, 4వ పట్టణ ప్రగతి సమస్యల పరిష్కారం అంశాలపై నియోజకవర్గాల వారిగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర బాట కార్యక్రమంలో గత 3 విడతలలో పట్టణ ప్రగతి అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా సకాలంలో పూర్తిచేయాలన్నారు. 4వ డివత పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన శానిటేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్‌రెవెన్యూ పన్ను, ఆరోగ్యహార్టికల్చర్‌లకు సంబంధించి ప్రత్యేక యాప్‌లో నమోదైన 6224 ఫిర్యాదులలో 1802 ఫిర్యాదులను పరిష్కరించారని, శిథిలావస్థ భవనాలు, ఆరోగ్య, పారిశుధ్యం, పెన్షన్‌లకు సంబంధించిన వినతులు వెంటనే పరిష్కారం జరగాలని ఆదేశించారు. నగరవ్యాప్తంగా 66 డివిజన్లలో పారిశుధ్యం వర్షాకాలంలో నీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మురుగునీటి సరఫరాలలో అంతరాయం జరగకుండా చూడాలని, ఇప్పటికే 3500 లీకేజీలను అరికట్టామని ఉత్పన్నమయ్యే లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకుండా అవగాహణ కార్యక్రమాలు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ, కఠినంగా వ్యవహరిస్తు ప్రతిరోజు నియంత్రించేందుకు జరిమానాలు విధించాలని చెప్పారు ట్రేడ్ లైసెన్స్ సర్వే చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ఈ లు సత్యనారాయణ, ప్రవీణ్ చంద్ర, సీపీ వెంకన్న నాయక్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీసీలు జోనా, శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఓ ప్రెసిల్లా, విఓ గోపాల్, ఈఈలు శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, రాజయ్య, బిఎల్ శ్రీనివాసరావు, ఇంచార్జ్ డీఎఫ్ఓ బషీర్, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.




## వీరభద్రుడికి కాళేశ్వరం నీటితో జలాభిషేకం



**భీమదేవరపల్లి, ఆగష్టు 01, ప్రభాతవార్త:** కొత్తకొండ దేవస్థాన వీరభద్రుడికి కాళేశ్వరం నీటితో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ జలాభిషేకం చేశారు. సోమవారంమండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకొండ చౌరస్తా నుంచి టీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు అయిన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ జడ్పీటీసీ వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ కాళేశ్వరం నీటి కలశాన్ని భాజ భజంత్రీలతో బాణాసంచా పేల్చుకుంటూ ర్యాలీ ద్వారా వీరభద్ర దేవస్థానానికి చేరుకొని వీరభద్రుడికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఏడ్రా కొత్తకొండ టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దమల్ల రమేష్ మండల ఎంపీటీసీలు మండల సురేందర్ అప్పని పద్మ భిక్షపతి బొల్లంపల్లి రమేష్ రంగయ్యపల్లి ఎంపీటీసీ రఘుపతి, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముస్తాపూర్ సర్పంచ్ ప్రభాకర్ రంగయ్యపల్లి సర్పంచ్ యామా రాము ధర్మారం సర్పంచ్ రజిత టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాడిశెట్టి కుమారస్వామి అనంతుల సత్యనారాయణ నవాబ్ పాషా ఎల్తూరు ప్రభాకర్ ధార్నా శ్రీనివాస్ గుడికందుల రాజు లక్ష్మన్ నాయక్ బొల్లంపల్లి సుకుమార్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లకు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే నన్నపునేనినరేందర్**




**పోచమ్మమైదాన్, ఆగష్టు 01, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లో ఆగష్టు 1 ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై జెండా ఊపి ర్యాలిని ప్రారంభించిన అంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ ఉద్యమనేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తా, నగరంలోని అన్ని ఆటో అడ్డాలలో మౌలిక వసతుల కోసం కృషి చేస్తా, తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని, లైసెన్స్ బ్యాడ్జ్ ఉన్న ఆటో డ్రైవర్‌లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5లక్షల వరకు భీమా సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గందె కల్పనా నవీన్, యూనియన్ అద్యక్షులు వీరస్వామి, జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్-2 డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం

**హన్మకొండ, ఆగష్టు 01, ప్రభాతవార్త:** టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్-2 కమ్యూనిటీ హాల్‌లో స్థానిక కార్పోరేటర్ సిరంగి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోకాలనీ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీలోని వివిధ అభివృద్ధి పథకాలపై, పోచమ్మగుడి నిర్మాణంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ సునీల్ కుమార్ మాట్లాడుతూతన డివిజన్‌లోని అన్ని కాలనీలకన్నా టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్ 2 కాలనీ ఉత్తమ కాలనీగా ఐకమత్యంగా కలిసి పనిచేస్తున్నారని అభినందించారు. కాలనీలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ద్వారా పరిష్కరిస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న నిర్వహించే పోచమ్మబోనాలను కాలనీవాసులు అందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొమ్మెర రమేష్, సదాశివరెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి, మధుకర్ రావు, పాలకుర్తి సదానందం, సంపేట రాఘవులు, కంకణాల సుధాకర్ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రావు, నారాయణ, సురేష్, కిరణ్, మధుసూదన్ రెడ్డి, వాసుదేవరావు, రఘురామ్, రామకృష్ణ, సంపేట శ్రవణ్ కుమార్, తదితర కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ పాఠశాలలు

**- పేద విద్యార్థుల చదువుపై జిల్లా విద్యాధికారుల నిర్లక్ష్యం**

**- విద్యా సంవత్సరం మొదలైనా జాడలేని ఇంగ్లీష్ టీచర్**



**భీమదేవరపల్లి, ఆగష్టు 01, ప్రభాతవార్త:** భీమదేవరపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. విద్యా సంవత్సరం మొదలైన పాఠశాలలో మన ఊరి మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం జాడలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల జీవితాలు అక్షలు వెచ్చించినా అభివృద్ధి లేక పేద విద్యార్థుల సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర నష్టంలో అభ్యసిస్తున్నారు. ముల్కనూర్ బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం మొదలై రెండు నెలలు గడుస్తున్నాఆంగ్ల ఉపాధ్యాయుడు నియామకం లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతున్న జిల్లా విద్యాధికారులు మండల విద్యాధికారులు పేద విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని కొన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు కూడా విద్యార్థులకు అందకపోవడంతో అసంపూర్తిని వ్యక్తం చేస్తున్నారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులను గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల నియామకం చేసి పేద విద్యార్థుల చదవుకున్న న్యాయం చేయాలని పలువురుకోరుకుంటున్నారు.

## ప్రజల 50 ఏళ్ల కోరికను తీర్చిన ఎమ్మెల్యే సతీష్

**- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదు**

**- ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర గుర్తింపుకోసమే అభివృద్ధి**



**భీమదేవరపల్లి, ఆగష్టు 01, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల 50ఏళ్ల కోరికను ఎమ్మెల్యే సతీష్ బాబు తీర్చారని జడ్పీ చైర్మన్ సుధీర్ అన్నారు. సోమవారం గౌరవెల్లి ట్రయల్ రన్ విజయవంతమైన సందర్భంగా వీరభద్ర జలాభిషేక కార్యక్రమం అనంతరం జడ్పీచైర్మన్ సుధీర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి ఎదురుచూస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణానికి విజయవంతంగా పూర్తి కావడంలో ఎమ్మెల్యే సతీష్ బాబు కృషి ఎంతో ఉందని గత 50 ఏళ్లలో ఏ అధికార పార్టీ బీడు భూములు సస్యశ్యామలం చేయడానికి ప్రాజెక్ట్ నిర్మాణాలు పూర్తి చేయక ఉండడంతో ఎమ్మెల్యే సతీష్ బాబు తన విశేష కృషితో భూసేకరణలను దగ్గర నుంచి మొదలుకొని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు సీఎం కేసీఆర్ కేటీఆర్‌ల చొరవతోని గౌరవెల్లి ప్రాజెక్ట్ పనులుపూర్తి చేస్తారని పేరొనకంటూ భూ నిర్వాసితులకు పూర్తి సహకారం అందించామని తెలిపారు. ఇతర పార్టీ నాయకులు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికి తమ ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఆటంకాలు కలిగించాలని ప్రయత్నిస్తున్నారని వీరికి అభివృద్ధి పనులతో ఇతర రాష్ట్రాల అభివృద్ధికి ప్రతిపక్షాలు ప్రయత్నించాలని తెలంగాణరాష్ట్ర అభివృద్ధిని ఆటంకపరడం సమంజసం కాదన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచకుండా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నియంత్రించకుండా వ్యక్తిగత ఆరోపణలకు చేయడం సరికాదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధిని దోహదపడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు తేవాలని కేసీఆర్ కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పీటీసీ వంగ రవి వైస్ ఎంపీపీ ఏడ్రా, మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులురైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలి



**ఐనవోలు,ఆగస్టు01,ప్రభాతవార్త :** విఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని విఆర్ఏల మండల అధ్యక్షులు బొళ్ల రాజు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా వంటవార్పు చేపట్టారు.డిప్యూటీ తహశీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో విఆర్ఏలకు రేషన్ డీలర్లు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్ఏల మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తీర్చేదాకా పోరాటం ఆగదన్నారు. వీఆర్ఏలు ఈద రాజు, సుధాకర్, పాక వేణు, కళ్యాణ ి, హనుమయ య్య, వెంకటేశం, రాజయ్య, క్రిష్ణకు మార్ పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో చినుకుపడితే కాలనీలు చిన్నపాటి చెరువులే



**పోచమ్మమైదానర్, ఆగష్టు 01, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్‌లోని శాంతినగర్, మర్రి వెంకటయ్య కాలనీ, సెకంట్‌బ్యాంక్ కాలనీ, పోచమ్మమైదాన్, దిగువ ప్రాంతాల్ని ఒక గంట మోస్తారు వర్షానికే నిండుకుండలా మారిచెరువులను తలపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షపు నీరు డ్రైనేజీలలో చేరి మురికి కాలువల నుంచి ఆ నీరు కాస్త ఇండ్లలోకి చేరడంతో దుర్వాసన దోమలతోస్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే స్థానిక కార్పోరేటర్ బస్వరాజుకుమారస్వామి సోమవారం ఉదయం 11గంటల నుంచి దాదాపు మూడు గంటల వరకు వర్షపడుతుందా లెక్కచేయకుండా డివిజన్‌లోని పర్యటిస్తూ స్థానికులకు అండగా నిలిచారు. ఈ క్రమంలోనే వర్షానికి వాసవి కాలనీలోని మాజీఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటి ఎదురుగా ఉన్న ఇంటిపై వేపచెట్టు ప్రమాదవశాత్తు ఒరిగిన నేథ్యంలో స్థానిక కారోపప్రేటర్ బల్దియా అధికారైన ఏసీపీ బషీర్‌కు చెట్టును తొలగించాలని తెలిపగా అతను స్పందించకపోవడంతో వెంటనే స్థానిక కార్పోరేటర్ తన సొంత ఖర్చులతో ప్రైవేట్ వ్యక్తులను పిలిపించి ఆ చెట్టును పూర్తిగా నేలమట్టం చేసి ఆ ఇంటిని కూలిపోకుండా కాపాడడం జరిగింది. కార్పోరేషన్ ద్వారా నిధులు మంజూరు అవుతున్నప్పటికీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో డివిజన్‌లోని పలు కాలనీలలో సీపీ రోడ్లు, డ్రైన్‌లు, నిర్మాణాలకు నోచుకోకపోవడం వల్ల డివిజన్‌లోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## పుట్టినబిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివి



**జనగామ టౌన్, ఆగస్టు1, ప్రభాతవార్త:**
పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లాకేంద్రంలోని సత్రంకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ శ్రీశైలం మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని ప్రతీ ఒక్కరు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు తాగిస్తే అందులో వ్యాధినిరోధకశక్తి ఉంటుందని, పిల్లలకు ఎలాంటి జబ్బులు రావని, ఆరునెలల తరువాత అదనపు ఆహారం మొదలుపెట్టాలన్నారు. పిల్లలకు రెండుసంవత్సరాల వరకు తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత, ఆయా ప్రమీల, ఏఎన్‌ఎం అనిత, ఆశా స్వప్న వీవో శోభ, ఆర్‌పీ విజయ పాల్గొన్నారు.

## లేబర్‌కార్డులను అందచేసిన ఎంపీపీ



**లింగాలఘణపురం, ఆగస్టు1, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలంలో నిరుపేద ప్రజలకు వేయి మందికి ఉచితంగా లేబర్‌కార్డును ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి సోమవారం అందించారు. లింగాలఘణపురం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఉచితంగా లేబర్‌కార్డులను ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గువ్వల రవి, వార్డుసభ్యులు పాశం నరేష్, గోసంగి శంకర్, నక్క రమేష్, రాగల శ్రీహరి, గ్రామ ర్పజలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష..

**కొడకండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:**
పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ కోరుతూ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందుఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 11వ రోజుకు చేరాయి. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి సోమశేకర్ మాట్లాడుతూ మాదిగలను రాజకీయ నాయకులుకేవలం ఓటర్లలాగే చూస్తున్నారని, ఎన్నికల అనంతరం హామీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమారపు వెంకన్న, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు ఎన్నికలకు పోయే అవకాశం లేదు..



ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు1, ప్రభాతవార్త:**
ముందస్తు ఎన్నికలకు పోయే అవకాశం లేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి 19స్థానాలు దక్కాయని అందులో మన దగ్గరలోని ఆలేరువద్దగల కొలనుపాక గ్రామం ఎంపిక కావడం సంతోష కరమన్నారు. అలాగే నియోజకవర్గానికి ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీకళాశాల రాబోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు పోయే అవకాశం లేదని అన్నారు. రాష్ట్ర ఆదాయం నెలకు9వేల కోట్లు ఉండగా, ఖర్చు 18వేల కోట్లు ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రమన్న ప్రజలన్న రైతులన్న ఏమాత్రం ప్రేమలేదని, రాష్ట్రంపై కక్ష కట్టిందన్నారు. అనంతరం మృతిచెందిన రైతుల కుటుంబాలకు రైతుబీమా మంజూరుపత్రాలను ఎమ్మెల్యే అందచేశారు. సమావేశంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఎంపీడీవో కుమారస్వామి, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎడ్ల సోమయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం,ఆగస్టు1, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలకేంద్రానికి చెందిన ఎడ్ల సోమయ్య సతీమణి ఎడ్ల అండాలు మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అండాలు పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ వర్క్బ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ మల్గా శ్రీశైలం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, అధికార ప్రతినిధి బోయినిరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మబ్బు కరుణాకర్, గట్టగళ్ల శ్రీహరి, కేమిడి కవిత వెంకటేశ్, గ్రామశాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, ఎడ్లరాజు,కారంపుడి శ్రీనివాస్, లింగాల వెంకటేష్, బెజ్జం అశోక్ తదితరులు పరామర్శించారు.

## బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా హరికృష్ణ



**పాలకుర్తి, ఆగస్టు1, ప్రభాతవార్త:**
బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా తొర్రూరు గ్రామానికిచెందిన చిదురాల హరికృష్ణను నియమిస్తున్నట్లు మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, తెలిపి నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని బీజేపీ పార్టీని విస్తృతపరచడానికి తన శాయశక్తుల పనిచేస్తానని అన్నారు. తన మీద నమ్మకంతో నియామకానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, శ్రీకాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జిల్లా సర్పంచ్‌లకు జీవవైవిధ్య యాజమాన్యంపై అవగాహన



**జనగామ టౌన్, ఆగస్టు1, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న జిల్లాలోని సర్పంచ్‌లకు జీవవైవిధ్య యాజమాన్యంపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లాపరిషత్ చైర్మన్, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2వ తేదీ మంగళవారం 11గంటలకు క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరవుతారని తెలియచేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీడీవోలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## పెంబర్తి కంబాలకుంటను పరిశీలించిన బీజేపీ బృందం



**జనగామ, ఆగస్టు1, ప్రభాతవార్త:**
జనగామ మండలం పెంబర్తి కంబాలకుంటను బీజేపీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్నప్పటికీ భూదందా పేరుతో కుంటను అమ్ముకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అనేక సంవత్సరాలుగా పెంబర్తి ప్రాంతంలో భూగర్భజలాలను పెంచడానికి ఈ కుంట ఎంతగానో ఉపయోగ పడుతుందని. అదేవిధంగా గొర్లకాపరులకు, మత్స్యకారులకు కుంట ఉపయోగ పడుతుందన్నారు. భూదందాల పేరుతో ఇక్కడ ఆర్‌టీఏ కార్యాలయం నెలకొలిపి భూవిక్రయాలు జరిగాయని, వెంటనే ఆర్‌టీఏ కార్యాలయాన్ని ఇక్కడినుంచి తరలించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా అధికారులు జోక్యంచేసుకుని ఇక్కడి కుంటను పరిరక్షించాలని వారు డిమాండ్‌చేశారు. లేనియోడల బీజేపీ ఆధ్వర్యంలో ఆర్‌టీఏ కార్యాలయంను పెంబర్తి గ్రామసహకారంతో ఇక్కడినుంచి తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు కెవీఎల్ఎన్.రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉడుగుల రమేష్, దేవరాయ ఎల్లయ్య, శివరాజ్‌యాదవ్, బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, పవన్‌శర్మ, కేశపురం రవి, మైపాల్, కోట వినోద్, తిరుపతి, మధు, నాగరాజు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి ద్రోహం

**జఫర్‌గడ్ ఆగస్టు1, ప్రభాతవార్త:**
దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ రైతాంగానికి చేసినద్రోహానికి నిరసనగా మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతోకూడిన వినతిపత్రం తహసీల్దార్‌కు అందించారు. ఈసందర్భంగా తెలంగాణరైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం భారతదేశంలోని రైతాంగాన్ని కార్పోరేట్ మాయం చేస్తూ ఆదాని అంబానీ వంటి పెద్ద పెట్టుబడి దారులకు వ్యవసాయరంగాన్ని తాకట్టుపెట్టి రైతుల చేతులనుంచి భూమిని లాక్కునే ప్రయత్నం లో కాంట్రాక్టు వ్యవసాయ పద్ధతిని ప్రవేశపెట్టే రైతు వ్యతిరేక నల్లచట్టాలను తీసుకరావడంతో దేశవ్యాప్తంగా రైతన్నలు ఐక్యంగా దేశరాజధాని ఢిల్లీకేంద్రంగా సుమారు సంవత్సరం పాటు నిరవదిక పోరాటాల ఫలితంగా రైతువ్యతిరేక నల్లచట్టాలు రద్దుచేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని లేనియెడల ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నక్కయాకయ్య, కార్మికసంఘం మండల అధ్యక్షుడు కాట సుధాకర్, సారంగపాణి, మల్లయ్య, వెంకన్న, శ్రీను, పళ్లస్వామి, నీరటిసుధాకర్ పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ భవనాల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ టియస్ దివాకర**

**కాటారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**

ఈనెల 10లోగా నీతి అయోగ్ ద్వారా మంజూరు చేయబడిన అంగన్‌వాడీ భవనాల మరమ్మతు పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ టియస్ దివాకర అన్నారు. సోమవారం కాటారం మండలంలోని మేడిపల్లి, కొత్తపల్లి, బాయ్యరం, కాటారం, ప్రతాపగిరి, శంకరాంపల్లి, గంగారం, గుండ్రాత్‌పల్లి గ్రామాలలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. ఈనెల 10వ తేదీ లోగా పనులను పూర్తి చేయాలని లేదంటే నిధులు రావడం ఆలస్యం అవుతుందన్నారు. అలాగే హరితహరం కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు తక్కువగా ఉన్నందున వెంటనే పూర్తి మొక్కలు నాటి వాటికి సాసర్‌లు చేపించి నీటిని పట్టించాలని లేదంటే పంచాయతీరాజ్ చట్టం 2018ననుసరించి సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బయ్యారం, కొత్తపల్లి జాతీయ రహదారి పక్కన రోడ్డుకు ఇరువైపులా నాటుతున్న మల్టీ లేయర్ ప్లాంటేషన్‌ను పరిశీలించి సిబ్బందికి, సలహాలు సూచనలు చేశారు. వారివెంట యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.మల్లిఖార్జున్ రెడ్డి, ఏపిఓ ఎన్.వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు రాకేష్, జ్యోత్స్న, నవ్య, షగీర్ ఖాన్, రవి, శ్రీనివాస్, రాజశేఖర్, శివకుమార్, చిదినేపల్లి యంపిటిసీ రవీందర్ రావు, సర్పంచ్‌లు సుధాకర్, రఘురాం, సంధ్య, దేవేందర్, వెన్నెల, టెక్నికల్ అసిస్టెంట్లు రవళి, శ్రీనివాస్, మనోజ్, మేట్లు మరియు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.






# వంటా-వార్పులతో విఆర్‌ఏల నిరసన

**కాటారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**

విఆర్‌ఏలు గత కొన్ని రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంతో ఎనిమిదో రోజుకు చేరుకుంది. రాష్ట్ర విఆర్‌ఏల ఐకాస పిలుపు మేరకు 8వ రోజులో భాగంగా వంటా-వార్పు కార్యక్రమాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునేంత వరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని అన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా కో-ఛైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్, కన్వీనర్ పప్పుల రాజేశ్వర్, విఆర్‌ఏలు రఘురాం, శ్రీనివాస్, సమ్మయ్య, ఇందిర, లక్ష్మీ, షాబానా, కళ, కిష్టయ్య, రాజశేఖర్, రాకేష్, సురేష్, చంద్రయ్య, షాధిక్, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వంట వార్పుతో విఆర్‌ఏల నిరసన దీక్ష



**మల్హార్‌రావు, ఆగష్టు 1, ప్రభాతవార్త**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విఆర్‌ఏల జాక్ ఇచ్చిన పిలుపు మేరకు గత నెల 25నుంచి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఎనిమిదో రోజు విఆర్‌ఏలు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ నగునూరి శ్రీనివాస్, సీనీయర్ అసిస్టెంట్ ఉదయ్ కిరణ్, సర్వేయర్ ప్రభాకర్, టైపిస్ట్ సునీత, ఏఎస్ఓ శివ కుమార్, రేషన్ డీలర్లతో పాటు విఆర్‌ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు, మండల ఛైర్మన్ బొమ్మెర సతీష్, కో-ఛైర్మన్ నార రామచంద్రం, విఆర్‌ఏలు మధూకర్, ఇందారపు మహేష్, నరేష్, కుమార్, రవి, స్వర్ణలత, నీరజ, మహర్షి, వెంకటలక్ష్మీ, మానస, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో కొనసాగుతున్న రోడ్ల మరమ్మతులు

**మహముత్తారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో ముమ్మరంగా రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసన భారీ వర్షాలతో అటవీ గ్రామాల్లోని పలు గ్రామాల రోడ్లు దెబ్బతిన్న విషయం విధితమే. కాగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మరియు కేంద్ర ప్రభుత్వం పర్యటించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్పందించి రవాణా మార్గాన్ని పునరుద్ధరించే విధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈనేపథ్యంలో గ్రామాల్లోని దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చురుకుగా సాగుతున్నాయి. కాగా సోమవారం మండలంలోని నిమ్మగూడెం-కేశవపూర్ దగ్గరలో దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టి ముమ్మరంగా పనులను చేపడుతున్నారు. మరికొన్ని రోజుల్లో అటవీ గ్రామాల ప్రజలకు రవాణా మార్గాలు సుగమనం అవుతాయని పలువురు ఆశీస్తున్నారు.

# ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపున్న ఆటో యూనియన్ నాయకులు

**ఎల్కతుర్తి, ఆగష్టు 01, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఆగష్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా కార్మికులందరూ తమ అడ్డాపై జెండా ఆవిష్కరణ చేసి 80 ఆటోలతో ర్యాలీగా ఎల్కతుర్తి బస్టాండ్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా బయల్దేరి ర్యాలీ నిర్వమించారు. ఆటో కార్మికుల డిమాండ్లు 100 కోట్లతో కార్పోరేషన్ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులందరికీ తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ప్రైవేటు ఫైనాన్స్‌లో ఒత్తిడిని అరికట్టాలని ఎల్కతుర్తి మండల ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఆటో డ్రైవర్ల గౌరవ అధ్యక్షులు కొన్న దేవేందర్ రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు అంబాల చేరాలు, ప్రధాన కార్యదర్శి అంబాల ప్రశాంత్, ఉపాధ్యక్షులు వంచనగిరి రవి, కోశాధికారి అంబాల సుమన్, మాజీ ఆటో డ్రైవర్ సీనియర్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కోరే రాజ్‌కుమార్, ఈరా రమేష్, ఆటో కార్మికులందరూపాల్గొన్నారు.

# కార్మికుల మండల విస్తృతస్థాయి సమావేశం

**మామునూర్, ఆగష్టు 01, ప్రభాతవార్త**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం తెలంగాణ హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు నంద అనిల్ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన హన్మకొండ జిల్లా కన్వీనర్ ఎండీ సాధిక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు ఆగష్టు నెలంతా పర్యటించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించి కార్మికుల పక్షాన పోరాటాలు చేయడం కోసం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మండలస్థాయి అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్లస్వామి, హన్మకొండ జిల్లాల కో కన్వీనర్ గిన్నారపు రవి రేనుమల్ల శ్యాంలు పాల్గొన్నారు.




# వంటా-వార్పులతో విఆర్‌ఏల నిరసన



**కాటారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**

విఆర్‌ఏలు గత కొన్ని రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంతో ఎనిమిదో రోజుకు చేరుకుంది. రాష్ట్ర విఆర్‌ఏల ఐకాస పిలుపు మేరకు 8వ రోజులో భాగంగా వంటా-వార్పు కార్యక్రమాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునేంత వరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని అన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా కో-ఛైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్, కన్వీనర్ పప్పుల రాజేశ్వర్, విఆర్‌ఏలు రఘురాం, శ్రీనివాస్, సమ్మయ్య, ఇందిర, లక్ష్మీ, షాబానా, కళ, కిష్టయ్య, రాజశేఖర్, రాకేష్, సురేష్, చంద్రయ్య, షాధిక్, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

**ములుగుపల్లి సర్పంచ్ మల్లయ్య గౌడ్**

**గ్రామ దేవతలకు నూతన వస్త్రాలతో ప్రత్యేక పూజలు**



**మహముత్తారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో ప్రతిష్టించిన భూలక్ష్మీ, మహలక్ష్మీ గ్రామ దేవతలకు శ్రావణ మాస మొదటి సోమవారంను పురస్కరించుకొని నూతన వస్త్రాలను అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ములగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఆయూరారోగ్యాలతో, పాడిపంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నట్లు సర్పంచ్ మల్లయ్య గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో పురోహితులు బోనాల గణేష్ చారీ మరియు బొంపల్లి వెంగల్ రావు, శ్రీపతి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కళశాలలో అవర్స్ బేసిక్ పోస్టులు

**నేడు, రేపు ఇంటర్వ్యూలు..**

**కళశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు**

**మల్హార్‌రావు, ఆగష్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని ఎడ్లపల్లి మోడల్ కళశాల(ఆదర్శ పాఠశాల)లో 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న ఆరు పిజిటి, టిజిటి పోస్టులను గంటల ప్రాతిపదికన(అవర్స్ బేసిక్) నియామకానికై ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు మోడల్ కళశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగష్టు నేడు, రేపు కళశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు తమ ఒర్జినల్ సర్టిఫికెట్లతో సంప్రదించాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విఆర్ఏలకు పేస్కేలు జీఓను విడుదల చేయాలి

### కాం(గెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు

### విఆర్ఏల నిరవధిక సమ్మెకు మద్ధతు



**మొగుళ్ళపల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకులకు ఇచ్చిన హామీమేరకు పేస్కేలు జీఓను ప్రభుత్వం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యలయం ఏదుట విఅర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారం 8వ రోజుకు రోజుకు చేరుకుంది. నిరవదిక సమ్మెకు గండ్ర మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారయణ రావు మాట్లాడుతూ..విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ క్రమబద్దికరణ, పేస్కేలు, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకాన్ని అమలు చేసే క్రమంలో పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సుదర్శన్ గౌడ్, మధు వంశీ కృష్ణ, క్యాతరాజ్ రమేశ్, నీరటి మహేందర్, ఓనపాకల ప్రసాద్, మంగళపల్లి శ్రీనివాస్, పులి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జేపీసీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

### గోరికొత్తపల్లి మండలంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ

**రేగొండ, ఆగష్టు 1, ప్రభాతవార్త**

గోరికొత్తపల్లి మంలకేంద్రం ఏర్పాటు కోసం వివిధ గ్రామాల ప్రతినిధులు మేధావులు, గ్రామస్థులు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జేఏసీ సభ్యులు మాట్లాడుతూ..జిల్లాలోని రేగొండ మండలం అతిపెద్ద విస్తీర్ణంలో పెద్దదిగా పరిపాలన సౌలభ్యం కోసం గోరికొత్తపల్లి మండలాన్ని తీర్చిదిద్దాలని గతంలో ఎమ్మెల్యే గండ్ర సూచించారు. ఈవిషయమై పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించిన మండలకేంద్రం ఏర్పాటుకు సిఎం కేసిఆర్ సానుకూలంగా స్పందించి గత మండలాలు ప్రకటించిన జాబితాలలో గోరికొత్తపల్లి లేకపోవడం వల్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహన్ని వ్యక్తం చేస్తూ సోమవారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో గండ్రను కలిసి విషయంపై చర్చించారు. దీనికిగాను మరి కొద్ది రోజులలో నోటిఫికేషన్ రాబోతుందని గోరికొత్తపల్లి మండలకేంద్రానికి సిఎం ఇప్పటి వరకూ కూడా సానుకూలంగానే ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో గోరికొత్తపల్లి మండలకేంద్రంగా తీర్చిదిద్దుతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గోరికొత్తపల్లి గ్రామానికి చెందినటువంటి మండలకేంద్రానికి ఏర్పాటు అయ్యేటువంటి విశాలమైన స్థలాలు సౌకర్యార్థం అక్కడ ఉందని ప్రతిపాదికలు మర్కోసారి సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మట్టికే సంతోష్, చిగురుమామిడి రజిత-రాజు, సుదరబోయిన రజిత-రాజయ్య, మారెల్లి ఇందిరా-బాపిరెడ్డి, ఎంపిటీసీలు ఏంప హమీద్, స్వప్న-రాంబాబు, నాయకులు కానుగంటి శ్రీనివాస్, చింతం కిరణ్, బాొమ్మ ఏల్లస్వామి, దండబోయిన రాజు, నిమ్మల వెంకటేశ్వర్లు, ధనంజయ, మారబోయన చందు, సుధరబోయిన విష్ణు, ఆవుల మహేంద్రదర్, సుదరబోయిన ఓం ప్రకాష్, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.



## జిఎంఆర్ఎం ఆద్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ

**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**

జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద వ్యర్యంలో జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంను సోమవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెరాస జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, ట్రస్ట్ సీఈఓ గౌతమ్‌రెడ్డిలు ప్రారంభించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ప్రాంతంలోని అటవీ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువత కోసం ఉచితంగా విన్ మోటార్స్ ఆద్వర్యంలో డ్రైవింగ్ నేర్పించి అర్హత సాధించిన వారికి సర్టిఫికేట్ అందజేయాలని నిర్ణయించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ సందాని, సిఐ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర మ్రన్ కొత్త



హరిబాబు, కౌన్సిలర్‌లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర రమేష్, కళ్లెపు రఘుపతిరావు, క్యాతరాజు సాంబమూర్తి, ముంజాల రవీందర్, జక్కం రవికుమార్, నూనే రాజు, మాడ హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

## బుర్ర రమేష్‌కు ఘన సన్మానం



**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**

ఉచిత కోచింగ్ నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన టిఆర్ఎస్ జిల్లా నాయకుడు బుర్ర రమేష్‌ను భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెరాస జిల్లా అధ్యక్షుడు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతంరెడ్డి ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని తెరాస కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో 90 రోజుల పాటు ఉచిత కోచింగ్ నిర్వ బుర్ర రమేష్ ఆద్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో బుర్ర రమేష్‌ను ఎంఎల్ఏ దంపతులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ భాధ్యతను అప్పగించినా ఆ పనిని విజయవంతంగా పూర్తి చేయటం రమేష్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఒక స్కూల్ వాతావరణంలో ఎంతో క్రమశిక్షణతో ఎదుటివారిని ప్రేమించే అలవాట్లతో తరగతులను నిర్వహించటం జరిగిందని అన్నారు. భారీ వర్షాలలో సైతం పరీక్షలు నిర్వహించి విద్యను అందించడంలో తోడ్పాడు అందించారని అన్నారు. అనంతరం గౌతంరెడ్డి మాట్లాడుతూ జిఎంఆర్ఎం ట్రస్ట్ నిర్వహించే సేవా కార్యక్రమాలను ఎంతో నమ్మకంతో ట్రస్టుకు పేరు తెచ్చే విధంగా బుర్ర రమేష్ నడిపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రసిడెంట్ కటకం జనార్ధన్, కొత్త హరిబాబు, సెగ్గెం వెంకటరాణి, మేకల సంపత్‌కుమార్, సిరుప అనిల్, క్యాతరాజు సాంబమూర్తి, దేవరముత్తు, గడ్డం రవి, రాము, జయంత్, నవీన్, శ్రీకాంత్, శివ పాల్గోన్నారు.

## గోరికొత్తపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

### కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు

### పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై కాంగ్రెస్ రాస్తారోకో

**రేగొండ, ఆగష్టు 1, ప్రభాతవార్త**

రేగొండ మండలంలోని గోరికొత్తపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నాను నిర్వహించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..గతంలో అధికార పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గోరికొత్తపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోరికొత్తపల్లి గ్రామం మండలానికి కావలసిన అన్ని రకాల వసతులు, కార్యాలయాల ఏర్పాటుకు సదుపాయాలు ఉన్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉండడం ద్వారా వారి సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. గోరికొత్తపల్లి మండల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉండి కొట్లాడుతుందన్నారు. వెంటనే గోరికొత్తపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని లేనిపక్షంలో గ్రామ ప్రజలతో ఉద్యమ కార్యాచరణను ప్రకటించి మండలం సాధించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈధర్నా, రాస్తారోకోలో కాంగ్రెస్ నాయకులు మేకల భిక్షపతి, ఒరం సమ్మయ్య, గండి తిరుపతి, శ్రీరాం రాజు, కాశెట్టి రాజయ్య, సూదనబోయిన ఓం ప్రకాష్, వైనాల ప్రభాకర్, ఓమాజీ, కూతురు దేవేందర్, సామల దేవేందర్, కనకం రమేష్, జవ్వాజి వీరస్వామి, దైనమపల్లి వెంకటేశ్వర్లు, మసికే రాంబాబు తదితరులు ఉన్నారు.



## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మండలంలోని విస్త్రత తనిఖీలు చేసిన ఎస్సై తమాషారెడ్డి



**టేకుమట్ల, ఆగస్టు 01, ప్రభాతవార్త**

గత నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు సిపిఐ మావోయిస్టు వారోత్సవాలు ఉన్నందున మండలంలోని అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ శాఖకు సమాచారం ఇస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తమాషారెడ్డి, మావోయిస్టులు వారోత్సవాలు సందర్భంగా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో వివిధ వాహనాలను విస్త్రత తనిఖీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తమాషారెడ్డి మట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు సంఘవిద్రోహక చర్యలకు పాల్పడే వ్యక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని యువత సన్మార్గంలో ఉండాలని సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామాల్లో నిషేదిత అంబర్ గుట్కా గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తమాషా రెడ్డి హెచ్చరించారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది టిఎస్ ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆటో కార్మిక దినోత్సవం



**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**

ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆటో కార్మిక యూనియన్ ఆద్వర్యంలో ఆటో ర్యాలీని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ సీఎం కార్మిక పక్షపాతి అని కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కొత్తహరిబాబు, ఎండి కరీం, మేకల సంపత్‌కుమార్, షాబిర్‌ఖాన్, అశోక్, కటకం జనార్ధన్, గడ్డం కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**భీమదేవరపల్లి, ఆగష్టు 01, ప్రభాతవార్త**

భీమదేవరపల్లి మండలంలో వీఆర్ఏల సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. సొమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా వంటావార్పు కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా యువజన కాంగ్రెస్ పాఈర్ట అధ్యక్షులు రేపల్లే రంగనాథ్ ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్ హాజరై వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతల మోహన్ తాళ్లపల్లి పెళ్లి కిరణ్, షటిల్ పాషా రాకేష్ గణేష్ ప్రకాష్ రాజు తదితర యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

**- జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం పూర్తి చేస్తాం**

**- ఆటో కార్మిక దినోత్సవ సభలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

ఉపాధి కోసం ఆటోలను నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులకు అండగా ఉండి జిల్లా కేంద్రంలోనే ప్రత్యేక భవనం నిర్మిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రపంచ ఆటో దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఆటోయూనియన్ గౌరవాధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఎన్టీఆర్ స్టేడియం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించడం జరుగుతుందని ఆటో కార్మికులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రయాణీకుల పట్ల అసభ్యకరంగా వ్యవహరించ కూడదని కుటుంబ సభ్యుల లాగానే వారిని చూస్తూ గమ్యానికి చేర్చాలని, ప్రతి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు నలమాస సాయి, ప్రధాన కార్యదర్శి వీరభద్రం, తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో పచ్చదనం పాడిపంటల అభివృద్ధే ధ్యేయం

**వికాస్‌పరివార్ డైరెక్టర్ అచ్యుతరావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్*

గ్రామాలు పచ్చదనం పాడిపశువులకు దూరమైనాయని తిరిది పునరుద్ధరణ జరగాలి అంటే మరలా గ్రామాలు పచ్చదనం పాడిపంటలతో నిండుగా ఉండాలనే ధ్యేయంతో తమ వికాస్ పరివార్ సంస్థ నడుం బిగించిందని అందులో భాగంగానే తాము మహబూబాబాద్ జిల్లాను ఎంపిక చేశామని వికాస్‌పరివార్ డైరెక్టర్ అచ్యుతరావు తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఎస్‌వి విద్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థఫౌండర్ లునావత్ భూపాల్‌నాయక్ ఈ జిల్లాలో టాలెంట్ వాళ్ళు ఉన్నారనే భావనతోనే మానుకోటనే ఎంపికచెయ్యడం జరిగిందనిదీనిని మోడల్ జిల్లాగా మార్చాల్సి బాధ్యత మనపై ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేవిదంగా చెయ్యడం ఇదే సమయంలో విలువలను నేర్పడం గ్రామాలను పచ్చదనంలో ఉండేవిదంగా చైతన్యంతులను చెయ్యడం జరుగుతుందని .తాము మొదటి విడతగా విద్యార్థులకు టెస్టులు పెట్టగా 5వేలమంది హాజరైనారని ఇందులో టాలెంట్ ఉన్న విద్యార్థులకునిరుపేద కుటుంబాలవిద్యార్థులకుస్కాలర్‌షిప్స్‌లు ఇస్తామని తెలిపారు .తమ సంస్థలో చేరెవారు ముందుగా డిజిటల్ టెస్ట్‌లో పాసుకావాలని అలాంటివారికి సభ్యత్వం ఇచ్చివారి పూర్తిబాధ్యతను తీసుకుని వారిని ఉన్న స్థాయికి ఎదిగేవిదంగాచేసి మంచి నాయకుడిని చేస్తామని ఉద్యోగాలు చెయ్యడంకాదు మా సంస్థలో చదివినవారు ఇంకా 10మందికి ఉద్యోగ ఉపాదిఅవకాశాలు కల్పించే విదంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కందికొండ సమీపంలోని నూదనపలి వద్ద 64 ఎకరాలు చైర్మన్ తీసుకున్నారని దీన్ని మోడల్ స్కూల్‌గా చేస్తారని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో వికాస్ అర్గనైజింగ్ ఇన్‌చార్జీసింగారపు సతీష్ తదితరులుపాల్గొన్నారు.



# పోడుభూముల రక్షణకై ప్రగతిభవనం ముట్టడి

**- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు**

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

అనేక సంవత్సరాల నుండి పోడు భూములను సాగుచేసుకొని జీవనం కొనసాగిస్తున్న క్రమంలో గత ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనులకు హక్కు పత్రాలు ఇస్తే పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న భూములను లాక్కుంటున్నారని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల రక్షణకై చేపట్టిన యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ఆదివాసీలను ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో స్వయంగా నేనే వచ్చి కుర్చీ వేసుకొనికూర్చొని పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటికి కూడా అమలు చేయలేదన్నారు. అందుకే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భూముల రక్షణకై ఈనెల 9న ఛలో ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్, జిల్లా అధ్యక్షులు నందూలాల్, జాతీయ కోర్ కమిటీ సభ్యులు, మోతీలాల్, పద్మ, తదితరులు ఉన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కారు, లారీ ఢీకొని మహిళ మృతి

*మరిపెడ, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*


అతివేగంగా వచ్చి కారును లారీ ఢీకొన్న ఘటనలో ఒక మహిళ మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన సోమవారం తెల్లవారుజామున మరిపెడ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ గురుకులం సమీపంలో ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని నేతావత్ తండాకు చెందిన నేతావత్ నాగేశ్వరరావు, భార్య కైక, తల్లి పోలి (55) ఈ ముగ్గురు కలిసి ఆదివారం కారులో నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామ శివారు భీమ్లా తండాలోని కుమార్తె ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. అనంతరం తిరిగి కారులో ఇంటికి వస్తున్న క్రమంలో సోషల్ వెల్ఫేర్ గురుకులం వద్దకు రాగానే ఖమ్మం నుండి వస్తున్న ట్యాంకర్ లారీ కారును అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ఘటనలో తల్లి పోలి అక్కడికక్కడే మృతి చెందగా కుమారుడు నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. భార్య కైకకు స్వల్ప గాయాలైనాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



# కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

*మరిపెడ, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

కామ్రేడ్ కృష్ణమూర్తి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని వీరిని ఆదర్శంగా చేసుకొని నేటి యువత ముందుకు సాగాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో కామ్రేడ్ కృష్ణమూర్తి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కొరకు ఫ్యూడల్ దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు కృష్ణమూర్తి అని కొనియాడారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు పంచి కార్మికులకు అండగా నిలిచిన ఏకైక ధైర్యశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమన్న, దేవయ్య, మధు, వీరన్న, వెంకన్న, శంకర్, యాదగిరి, భద్రు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి

*బయ్యారం, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకాన్ని ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని కెవిపిఎస్ మండలాధ్యక్షులు బల్లెం ఆనందరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి పాటుపడుతున్నామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఒక్కరికీ న్యాయం చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంబూరి మధు, కదారి విజయ, పప్పుల వెంకటయ్య, భిక్షం, వీరాస్వామి, పాల్గొన్నారు.




# విద్యార్థి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

**- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్‌పర్సన్ ఇందిరా శోభ**

*మహబూబాబాద్, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

పేద, గిరిజన విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్‌పర్సన్ ఇందిరా శోభ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మరుగుదొడ్లు సరిగ్గా లేక పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, సరిపడ భోజనం, గదులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వీటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి భూక్యా శోభన్‌బాబు, శ్రీకాంత్, గణేష్, సాగర్, కిరణ్, విష్ణు, రంజిత్, తదితరులు ఉన్నారు.



# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్**

*మరిపెడ, ఆగష్టు 01, (ప్రభాతవార్త):*

కెజిబివి పాఠశాలలో వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు వండిన వంటను, బియ్యం నిల్వను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల నుండి పిల్లలను కాపాడాలని తెలిపారు. వీరి వెంట ఎంపీడీవో కేలోత్ ధన్‌సింగ్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మ యుద్ధ పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం



**నర్సంపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త**

ధర్మ యుద్ధ పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు దళితరత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. సోమవారం పదవ రోజు రిలే నిరాహార దీక్షలకునర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నర్సంపేట టౌన్ 10 రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలకు సభాధ్యక్షులుగా జలగం రమేష్ డిపిఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న వెహరించగా మఖ్య అతిథిగా కల్లేపల్లి ప్రణయ్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అందే రవి దళిత బలహీన వర్గాల రిజర్వేషన్ పోరాటం ఎమ్మార్పిఎస్ఎంఎస్పీ ఆధ్వర్యంలో 10రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మ యుద్ధ పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పోరాటమే పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి అని డిమాండ్ చేశారు. సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సాదించి పెట్టిన ఎస్సీ రిజర్వేషన్లు అమలులో ఉమ్మడి విధానం కొనసాగించడం వలన దళితులలోను అతి వేనుకబడి ఉన్న మెజార్టీ దళిత కులాల ప్రజలు రిజర్వేషన్లు తమ న్యాయమైన వాటా పొందలేకపోయారు. ఆ విధానం వలన వెనుకబడిపోయిన మాదిగ మరియు ఉపకులాల ప్రజల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 28 సంవత్సరిలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానిఆకి ఇంతవరకు ఎన్నో ఆటుపోట్లు మధ్య ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నాం. వివిధ కమిషన్ల నివేదికలను అంసెబ్లీ లో జరిగిన తీర్మానాలు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు. ప్రజా కళాకారుడు తాళ్ల సునీత, కొండపల్లి లావణ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రతినిధి గు ంపుల మాలతి, ఎంఎస్పీ నాయకురాలు మిట్టపల్లి రాధిక, మాదిగ మహిళా సమస్య జిల్లా కన్వీనర్ అంబేద్కర్ నగర అధ్యక్షులు మునిగే యాకుబ్, వేల్పుగొండ రాజు, మాదాసి బాబు, గుండేటి వీరేశం, రాజన్న, ఉప్పన్న, మాతంగి బాబు, సాంబన్న, సుధాకర్, అనిల్ లావణ్య, సుమలత, సమ్మక్క, సారక్క, స్వాతి, నిర్మల, విజయ, సనీత, పులి మమత, కొప్పు రజిత, పతకం నర్సమ్మ, శ్రావణి, మంత్రి రమాదేవి, మాతంగా బాబు, తడుగుల బాబు, కొప్పు లక్ష్మి, సావిత్రి, శశిరేఖ, యాక లక్ష్మీ, ఉమా, సరోజన, రాజమ్మ, సుజాత, గుండేటి వీరేశం ఆముదాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం బియ్యాన్ని అరికట్టాలి



**నర్సంపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త**

సాంఘీక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ మహాత్మ జ్యోతిరావు పూలే మరియు మైనార్టీ గురుకుల పాఠశాలలో మరియు ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ హాస్టల్లోనూ ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అరికట్టాలని ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సాంఘీక సంక్షేమ గిరిజన మైనార్టీ మరియు బీసీ గురుకుల పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ ప్రభుత్వం పాఠశాలలో పంపిణీ చేస్తున్న నాసిరకం బియ్యం వలన విద్యార్థులు భోజనం చేసిన తర్వాత విద్యార్థులకు జీర్ణం కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గురుకుల పాఠశాలలో వాంతులు, విరోచనాలు చేసుకున్న సంఘటన అనేకం. ఇలాంటి సంఘటనలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యంమే కారణమని ఏ. బి. ఎస్. ఎఫ్ బృందం గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో సందర్శించగా గురుకుల పాఠశాలలో మరియు సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేస్తున్న నాసిరకం బియ్యం వలన భోజనం సరిగా ఉడకకజోవడంతో ఆ భోజనంను విద్యార్థులు భుజించడం వలన జీర్ణం కాకపోవడంతో వాంతులు విరోచనాలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వం సాంఘీక సంక్షేమ బీసీ మైనార్టీ గురుకులలో మరియు ఎస్సీ ఎస్టీ హాస్టల్‌లో ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేస్తున్న నాసిరకం బియ్యాన్ని అరికట్టి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లకిడి అరుణ్, రవీందర్, శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని ఎంపిడివో కృష్ణ ప్రసాద్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటశాల గదిని భోజనాలను పరిశీలించారు. వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించారు. గదిలో ఎన్ని ఫ్యాన్లు ఉన్నాయి అవి తిరుగుతున్నాయా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షానికి గదులు కురుస్తున్నాయని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం సోలర్ లైట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ మంజుల, పంచాయతీ కార్యదర్శి సరిత, ఉపాధ్యాయులు, రమ, సుహాసిని, అనిత, భారతి, స్రవంతి, సరస్వతి, సంధ్య, బాలాజీలు ఉన్నారు.





## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి




**నర్సంపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త**

పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కార్తీక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ ధనిక అని చెబుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 3,375 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ఉండడం సిగ్గుచేటు అన్నారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునేటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడటం సరైంది కాదన్నారు. కరోనాతో దాదాపుగా రెండు సంవత్సరాల కాలం పాటు విద్యా సంస్థలు చాలా నష్టపోయారన్నారు. మరోపక్క ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రియంబర్స్‌మెంట్ విడుదల చేయక అనేక రకాల చిన్న చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు చదువు అనంతరం పై చదువు కోసం వెళ్లడం ఫీజు రియంబర్స్‌మెంట్ రాక విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారం కోసం పాకులాట చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కైనా ఒక నెల కూడా జీతాలు బకాయిలు లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. కానీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాల నుండి ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, హరీష్, శ్రీనివాస్, కృష్ణ, రాము, పాల్గొన్నారు.

## వైభవంగా అజాదీకా అమృత్ వేడుకలు

**చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో అజాదికా అమృత్ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం అఖిల భారత రాష్ట్రీయ సైక్లానిక్ మహాసంగ్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా లక్ష పాఠశాలల్లో ఈ వేడుకలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఉప్పరపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులంతా జాతీయ నాయకుల వేశాదారణ వ్యాసరచన, ఉపన్యాస చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్, అనిత, గొడుగు శ్రీనివాస్, బాలాజిరావు, రమేష్, రవికుమార్‌ల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అలాంటి మహోన్నతులు మేదావులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఇలాంటి వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రమణరావు, శ్రీనివాస్ సంతోష్‌కుమార్, రవికుమార్, మమత తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ మొదటిరోజు పరీక్షలు

**జనగామ టౌన్, ఆగస్టు1, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మొదటిరోజు జనగామ జిల్లా వ్యాప్తంగా 12పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం పరీక్షలకు ముఖ్యంగా 962మంది పరీక్ష రాయాల్సి ఉండగా 101మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 861మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 407మందికి గాను 28మంది గైర్హాజరు కాగా, 379మంది హాజరైనట్లు తెలిపారు. ఉదయం పరీక్షలకు కన్వీనర్ బైరి శ్రీనివాస్ జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్, జిల్లాకేంద్రంలోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా పరీక్షాకేంద్రాలకు చెందినఅధికారులకు తగు సూచనలు, సలహాలు అందచేశారు. అదేవిధంగా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీధర్ల ధర్మేంద్ర, వి. లలిత గణపురంలోని పరీక్షాకేంద్రాన్ని, జిల్లాకేంద్రంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. అలాగే దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి పరీక్షాకేంద్రాలను ఫ్లయింగ్‌స్క్వాడ్ సందర్శించగా, గణపురం, జఫర్‌గడ్, నర్మెట పరీక్షాకేంద్రాలను సిట్టింగ్‌స్క్వాడ్ బృందం సందర్శించినట్లు తెలిపారు.






## గురుకుల బాలిక విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించిన : డీఎంహెచ్ఓ హరీష్‌రాజ్

*కొత్తగూడ ఆగష్టు 01 ప్రభాతవార్త*

ఇటీవల గురుకుల విద్యార్థులు భోజనంతో విద్యార్థులు అస్వస్తకు గురైన సంఘటనలతో జిల్లా వ్యాప్తంగా గురుకులాలు,గిరిజన హాస్టల్లో ప్రజాప్రతినిధులు,అధికారులు తనిఖీలు చేస్తున్నారు.అందులో భాగంగానే డీఎంహెచ్ఓ హరీష్ రాజ్ కొత్తగూడ మండలంలోని గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలిక కళాశాలలో మరియు బాలికల ఉన్నత పాఠశాలలో మూడు రోజుల క్రితం విద్యార్థులకు కరోనా పరీక్షలు చేయడంతో కొంతమందికి కరోనా పాజ్‌టీవ్ రావడంతో విద్యార్థులు బయపడద్దని సోమవారం డీఎం హెచ్ఓ హరీష్ రాజ్ విద్యార్థినీలకు వైద్యపరీక్షలు చేయించి ఉచిత మందులు అందజేశారు.కరోనాతో విద్యార్థులు భయపడకుండా ఉండేందుకు పలు సూచనలు ఇచ్చారు.హాస్టల్‌ల్లో పరిశుభ్రత పాటించాలని,భోజనం చేసే ముందు చేతులు సబ్బుతో రెండు సార్లు కడుక్కోవాలని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు.ఆయన వెంట మండల వైద్యాధికారులు ముక్రం,సూరయ్య,హెల్త్ అసిస్టెంట్స్ రాము,శ్రావణ్,నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నోటు బుక్స్ పంపిణి చేసిన పూర్వ విద్యార్థులు

*గంగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త*

మండలంలోని కోమట్లగూడెం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం ఆ పాఠశాలల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నోటు బుక్స్ ఉచితంగా పంపిణి చేసారు. గతంలో ఈ పాఠశాలలో చదువుకున్న పైప సురేష్, రవి, ప్రతాపని శ్రీకాంత్, సంతోష్, పల్లె సురేష్‌ల ఆధ్వర్యంలో ఎంపిపి సువర్ణపాక సరోజన చేతుల మీదుగా ఈ నోట్‌బుక్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు ఏదో రీతిలో సాయపడాలన్న ఆలోచనతో నోట్‌బుక్స్ పంపిణి చేపట్టామని, దీనిని ఇప ్పటి నుండి ప్రతి సంవత్సరం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొగ్గల్ల సుగుణ, హెచ్ఎం మేడ నర్సింహారావు, మేడసమ్మయ్య, అశోక్, రవి, రాంచందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జంగాలపల్లిలో పోలీసుల కార్డన్ సెర్చ్

*గంగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త*

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో సోమవారం ఉదయం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సోదా చేసారు. సరైన పత్రాలు లేని ది ్వచక్రవాహనాలు, అక్రమంగా నిల్వ చేసిన మద ్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. గూడూరు సిఐ యాసిన్ సంబందిత వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, ఈ సెర్చ్‌లో 1400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 9లీటర్ల గుడుంబా సీజ్ చేయడం జరిగిందని, గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపుల నుండి రూ.15వేల విలువ గల మద్యం సీసాలు, పత్రాలు లేని 18 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నగేష్, ఉపేందర్, ఆర్ఎస్ఐ శేఖర్, సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలునాయక్‌తండాలో వైద్యశిబిరం

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి పరిధిలో గల బాలునాయక్‌తండాలో సోమవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించిన సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కోవిడ్ బూస్టర్ డోస్ తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వైద్యాధికారి స్రవంతి, హెచ్ఇ రాజు, సూపర్‌వైజర్లు రమేష్, షానుబేగం, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## విఆర్ఎల సమ్మెకు సంఘీబావం

*గంగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త*

తమ డిమాండ్ల పరిష్కారం కోసం విఆర్ఎలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు మండల తహసిల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది తమ సంఘీబావం తెలిపారు. ఈమేరకు గంగారం మండల కేంద్రంలో విఆర్ఎలు నిరహారదీక్షలు నిర్వహిస్తున్న శిబిరాన్ని తహసిల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు, బిఎల్ఓలు సోమవారం సందర్శించి మాట్లాడారు. విఆర్ఎల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.




## వసతి గృహం ఆకస్మిక తనిఖీ

*కురవి, ఆగస్టు 01, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహాన్ని మరియు బలపాలలో ఎస్సీ వసతి గృహాన్ని స్పెషల్ ఆఫీసర్ రవీందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అందించే భోజన సదుపాయాల గురించి వార్డెన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వంట సామాగ్రికి వినియోగించే బియ్యం, పప్పు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. వసతి గృహావరణలో వృధాగా ఉన్న మంచాలు పరిశీలించి విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని వార్డెన్‌కు ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు గదులు అనుకూలంగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో కురవి, బలపాల కార్యదర్శులు విజయలక్ష్మి, రమేష్, హాస్టల్ వార్డెన్ ధనలక్ష్మి, ఉష, తదితరులు పాల్గొన్నారు.



## తల్లి పాలే బిడ్డకు ఎంతో బలం

*కొత్తగూడ ఆగష్టు 01 ప్రభాతవార్త*

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలే పట్టించాలని ఉమెన్ చైల్డ్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో ఐసీడీఎస్ గూడూరు ఆధీనంలో సోమవారం



మండలకేంద్రంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా వీది గుండా మండల అంగన్‌వాడీ టీచర్లతో తల్లి పాలగురించి తెలుపుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్ జ్యోతి,ఎస్ రామలక్ష్మి,బిపీఏడి లక్ష్మినారాయణలు మాట్లాడుతూ ప్రతీసంవత్సరం ఆగష్టు మాసం మొదటి వారంలో ప్రపంచ వ్యాప్తంగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే గర్భిణి,బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించి తెలుపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో వీఆర్ఏల నిరసన

*కొత్తగూడ ఆగష్టు 01 ప్రభాతవార్త*

వీఆర్ఏల డిమాండ్ల కోసం వీఆర్ఏలు రోజుకోరకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా కొత్తగూడ మండలంలో తహశీల్దార్



కార్యలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 8 రోజులు అవ్వడంతో వంటా వార్పుతో నిరసనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఎం కేసిఆర్ ఒప్పుకున్న హామీలను ఆమలు పర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నూరి రవి,ఉపాధ్యాక్షులు చెన్నూరి నర్సయ్య,ప్రధానకార్యదర్శి అల్లం సాంబయ్య,కోశాధికారి చెన్నూరి నరేష్,మరియు వివిధ గ్రామాల వీఆర్ఏలు దుర్గం రవీందర్,అయిత శ్రీలతచంద్రయ్య,గట్టి సత్యనారాయణ,చెన్నూరి సుశీల,కళావతి, సమ్మక్క ,ఈసం నాగయ్య,పిట్టల ఐలయ్యలతోపాటు 20 మంది పాల్గొన్నారు.

## బావిలో పడి ఇంటర్ విద్యార్థి మృతి

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన బోడ స్వామి (17) అనే ఇంటర్ విద్యార్థి వ్యవసాయబావిలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. గూడూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న స్వామి ఇటీవలే సప్లమెంటరీ పరీక్షలు రాసాడు. కాగా సోమవారం ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో చిన్నపాటి ఘర్షణ పడిన స్వామి ఇంటిలో నుండి వెళ్లిపోయి బావిలో దూకినట్లు తండావాసులు తెలిపారు. బావిలో పడిన స్వామిని బయటకు తండావాసులు బయటకు తీసినప్పటికీ ఆయన అప్పటికే మృతి చెందినట్లు సర్పంచ్ రాజు తెలిపారు.



# ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పలు విజ్ఞప్తులు స్వీకరించారు. దేవరుప్పుల మండలం బంజర గ్రామానికి చెందిన డి.దేవేందర్ నాయక్ తన దరఖాస్తు అందిస్తూ 2019 నుంచి నియామకం చేపట్టిన పంచాయతీ సెక్రటరీల క్రమబద్ధీకరణ వివరాలను తెలియచేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం పరిధిలోని కొత్తపల్లిగ్రామానికి చెందిన చంద్రయ్య తనకున్న 24గుంటల భూమి 170ఏ సర్వే నంబర్లో నమోదు చేయకపోవడం వలన రైతు బంధు తీసుకోలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అదేమండలానికి చెందిన నిడిగొండ గ్రామ వాస్తవ్యులు నర్సింగరావు డి.వెంకటయ్య, బోధనగిరికి చెందిన రామచందర్ జి.వెంకటయ్య జాతీయ రహదారుల వెంట ఫారెస్టు చశాఖ



ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు నెలకు తొమ్మిదివేలు చొప్పున చెల్లించవలసి ఉందని ఏప్రిల్ నుంచి జులై 12దాకా పనిచేసిన డబ్బులు రాలేదని తగు చర్యలు తీసుకుని ఇప్పించాల్సిందిగా కోరారు. లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామానికిచెందిన గుగ్గిళ్ల పర్శరాములు తన దరఖాస్తు అందిస్తు తాతల కాలం నాటి ఆస్తి తండ్రి చనిపోవడంతో తమ పెద్దతండ్రి పేరుపై ఉండేదని తదనంతరం తమకు తెలియకుండా తమ కుటుంబంలోనే నలుగురు కుమారులలో పెద్దవాడైన గుగ్గిళ్ల సోమయ్య తండ్రి ఆస్తిని తన పేరున చేయించుకున్నారని తమకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ దరఖాస్తును సమగ్రంగా పరిశీలన చేసి సంబంధిత అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీఏ పీడీ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్

**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ 60 వినతులను స్వీకరించారు. అనంతరం వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## వరద బాధితులకు నష్టపరిహారం పంపిణీ

**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**



వరద బాధితులకు రూ. 10 వేల చొప్పున జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. సోమవారం కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితులకు భరోసా కింద రూ. 10 వేల రూపాయలను అందించాలని సీఎం కేసిఆర్ ఆదేశాలు జారీచేసినందున వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. పలిమెల, మహముత్తారం, టేకుమట్ల, మహాదేవ్ పూర్, భూపాలపల్లి, మల్హర్ మండలాల్లా వరద బాధితులకు పదివేల చొప్పున ప్రభుత్వం భరోసా కల్పించి ఇవ్వటం జరుగుతుందన్నారు. వరద బాధితులను అధికారులు గుర్తించి వారి మొక్క బ్యాంకు ఖాతా నెంబర్, ఐఎఫ్ఎస్‌సి నెంబర్ పంపటం జరిగిందని అన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**



ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులను అదనపు కలెక్టర్‌తో కలిసి తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరితాహారంలో నాటిన మొక్కలను కాపాడుకునే విధంగా ప్రత్యేకాధికారులు శ్రద్ధ చూపాలని జిల్లాలో వసతి గృహాలకు నియమించిన ప్రత్యేకాధికారులు సందర్శించి సంబంధించిన వివరాలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యం



**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ చలాన్ సిస్టమ్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీ, మండలాలలో సిసి కెమెరాల డేటా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉంటుందని జిల్లా పోలీస్ వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. జిల్లా ప్రజలు నియమనిబంధనలు పాటించి సహకరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సిసి కెమెరాల ఆధారంగా గుర్తించి జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు మోటార్ వెహికల్ యాక్టు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాహనం మీద ముగ్గురు కూర్చొని నడపకూడదని, రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ లేకుండా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటించాలి

**- వసతి గృహాలలో వైద్యసిబ్బంది నియామకం**

**- జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్**

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



వర్షాకాలం సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించి తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించటమే కాకుండా మాస్కులు ధరించాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఇతర కేటగిరీలకు సంబంధించిన సుమారు 128 వసతి గృహాలు ఉన్నాయని ప్రతి వసతి గృహానికి ఏఎన్ఎంతో పాటు, ఆశా వర్కర్‌ను నియమించడం జరిగిందని, విద్యార్థులకు ప్రతిరోజు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలలో విద్యార్థులకు కోవిడ్ లక్షణాలు నిర్ధారణ అయితే వెంటనే వసతి గృహంలోనే ప్రత్యేక గదులను ఏర్పాటుచేసి, కోవిడ్ లక్షణాలు పోయేవరకు ఐసోలేషన్‌లో ఉంచడం జరుగుతుందని, వారానికొకసారి వైద్యాధికారులు వసతి గృహాలను సందర్శించి శుభ్రత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు భోజనం వండే సమయంలో కూరగాయలను శుభ్రపరచిన తర్వాతనే వంట కార్యక్రమం ప్రారంభించాలన్నారు. త్రాగునీరును శుద్ధి చేసిన తర్వాతనే తీసుకోవాలని, అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలతో పాటు వసతి గృహాలలో కూడా ఇదేవిధంగా నియమాలు పాటించాలని, ఏదైనా సమస్య ఉంటే అందుబాటులో ఉన్న వైద్యసిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## బాధితులకు భరోసా కల్పించాలి

**భూపాలపల్లి, ఆగస్టు01, ప్రభాతవార్త**



ప్రజలకు మెరుగైన సేవలందిస్తే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని బాధితులకు మేమున్నామని భరోసా కల్పించాలని చట్టపరంగా న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సురేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీపిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజాదివస్‌లో 12 పిర్యాదులను స్వీకరించి తగు చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు.

## ఎస్సై రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**-వరంగల్ పోలీస్‌కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి**

**వరంగల్ క్రైం, ఆగష్టు 01, ప్రభాతవార్త**



తెలంగాణ పోలీస్ శాఖలో భర్తీ చేయనున్న సబ్ ఇన్స్పెక్టర్ల ఉద్యోగాలకు ఈ నెల 7న నిర్వహించనున్న అర్హత రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాటు చేయాల్సిందింగా వరంగల్ పోలీస్ కమీషనర్ అన్నారు. సోమవారం ఎస్సై అర్హత రాత పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై కాజీపేటలోని నిట్ కళాశాలలోని సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్ శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడతూ కమీషనరేట్ పరిధిలో మొత్తం 21,550 మంది అభ్యర్థులకు 42 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో 20, హన్మకొండ జిల్లా 16, జనగామ జిల్లా 6 కేంద్రాలున్నాయని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి రావాలని, పరీక్షకు సంబంధించి నియమ నిబంధనలు హాల్ టికెట్‌లో పొందుపరిచి ఉంటాయని పరీక్ష గదిలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులతో ఇతర వస్తువులను అనుమతించరన్నారు. అభ్యర్థులు చేతులకు గోరింటాకు మెహెందీ వంటివి పెట్టుకోవడం వల్ల బయోమెట్రిక్‌లో వేలి ముద్రగా సరిగా వచ్చే అవకాశం ఉందన్నారు.